# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 6, జూన్, 2023 16 పేజీలు


# పంచాయతీల ఏర్పాటులో అన్యాయం



**చిట్యాల, భూపతిపూర్ గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి**

**సర్వాయి పంచాయతీ కార్యాలయానికి 18 కిలోమీటర్ల దూరంలో చిట్యాల, భూపతిపూర్ గ్రామాలు**

2 లో..

కన్నాయిగూడెం, ప్రభాతవార్త : సర్వాయి గ్రామపంచాయతీలోని హ్యాబిటేషన్ గ్రామాలైన చిట్యాల, భూపతిపూర్ గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 7న మంత్రి కేటిఆర్ రాక



ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు సత్యవతి రాథోడ్, పంచాయతీ రాజ్ మంత్రి దయాకర్ రావు

8లో..













# పంచాయతీల ఏర్పాటులో అన్యాయం

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో కన్నాయిగూడెం మండలంలో నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు సమయంలో పాలకులు, అధికారులు, చిట్యాల భూపతిపూర్ గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంలో అన్యాయం చేశారని, ఆ గ్రామాల ప్రజలు ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కన్నాయిగూడెం మండలం కేంద్రం నుండి 10 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవుల్లో ఉన్న చిట్యాల, భూపతిపూర్ గ్రామాలు సర్వాయి గ్రామపంచాయతీకి చిట్యాల 13 కిలోమీటర్ల దూరంలో భూపతిపూర్ 18 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది. దీనితో గ్రామపంచాయతీ పనులపై చిట్యాల, భూపతిపూర్ ప్రజలు సర్వాయి పంచాయతీ కార్యాలయానికి రావడానికి 18 కిలోమీటర్లు దూరం నడవవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో రెండు గ్రామాల ప్రజలు పంచాయతీ కార్యాలయానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పలు అభివృద్ధి పనులపై అధికారులు మూడు గ్రామాలలో తిరిగి పంచాయతీ పనులు చూసుకోవాలన్నా తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ మూడు గ్రామాలు ఒక్కో గ్రామానికి కిలోమీటర్ల దూరం ఉండడం వలన పంచాయతీ అధికారులు గాని, మండల అధికారులు గాని గ్రామాల్లోకి వచ్చే పరిస్థితి లేకపోవడం వలన పంచాయతీ పాలన అభివృద్ధి పనులు సక్రమంగా జరగడం లేదని ఆ మూడు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మూడు గ్రామాలు దూరం దూరంగా ఉండడం వలన ఆ గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు కానారని కనీసం గిరిజన పిల్లలకు పాఠశాలలు కూడా సక్రమంగా నడిపించిన దాఖలాలే లేవని ఆ పంచాయతీ ప్రజలు తమ బాధను వెళ్ళబుచ్చుతున్నారు. ఇంతటి తీవ్రమైన పరిస్థితులకు కారణం గ్రామపంచాయతీలుగా లేకపోవడమే కాబట్టి చిట్యాలు, భూపతిపూర్ గ్రామాలను తక్షణమే నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామాల ప్రజలు ప్రజా నాయకులు గిరిజన ఆదివాసీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా పోయిన వారం మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ కన్నాయిగూడెం మండలం పర్యటనలో ఉన్నప్పుడు చిట్యాల భూపతిపూర్ గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్‌కు గిరిజన ఆదివాసీ సంఘం నాయకుడు ఇర్ప కృష్ణారావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పలుమార్లు జిల్లా మండల అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఆ గ్రామాల ప్రజలు అంటున్నారు. శిశు మహిళా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, అలాగే గిరిజన ఆదివాసీల ఆడబిడ్డ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ధనసరి సీతక్క, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, కలెక్టర్ కృష్ణఆదిత్య, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని చిట్యాలు, భూపతిపూర్ గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు పరిగణలోకి తీసుకుని చిట్యాల, భూపతిపూర్ అభివృద్ధి కొరకు ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి పరిపాలన సులభంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు,ఆదివాసీ, గిరిజన సంఘాలు నాయకులు కోరుకుంటున్నారు.

**ఆలెం శారద .. సర్వాయి గ్రామపంచాయతీ సర్పంచ్**

సర్వాయి గ్రామపంచాయతీలో చిట్యాల, భూపతిపూర్ గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలి. సర్వాయి గ్రామానికి రెండు గ్రామాలు కూడా దూరంగా



ఉండడం వలన గ్రామపంచాయతీ పాలన సరైన తీరులో జరగడం లేదు. పాలన అభివృద్ధి సులభంగా జరగాలంటే చిట్యాల, భూపతిపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలి.

**-ఇర్ప కృష్ణారావు ... పీఏసీఎస్ డైరెక్టర్,గిరిజన ఆదివాసీ సంఘాలు నాయకుడు చిట్యాలగ్రామం**

సర్వాయి గ్రామపంచాయతీలో మిళితమై ఉన్న చిట్యాల, భూపతిపూర్ గ్రామాలు మండల కేంద్రానికి 10 కిలోమీటర్లు దూరంలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్నాయి. సర్వాయి గ్రామపంచాయతీకి భూపతిపూర్ గ్రామపంచాయతీ 18 కిలోమీటర్లు దూరం ఉంటుంది. చిట్యాల గ్రామపంచాయతీలో 13 కిలోమీటర్ల దూరం ఉంటుంది. దీంతో సర్వాయి గ్రామంపచాయతీ కార్యాలయానికి భూపతిపూర్,



చిట్యాల ప్రజలు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గ్రామాలు దూరం దూరంగా ఉండడం వలన గ్రామాల్లో మండల స్థాయి అధికారులు పర్యటించడానికి ఇబ్బందిగా



ఉంది. కాబట్టి గ్రామాల్లో అభివృద్ధి జరగడం లేదు. కాబట్టి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము.

**ఆలం రాంబాబు .. తుడుం దెబ్బ నాయకులు**

చిట్యాల, భూపతిపూర్ గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలి. రెండు గ్రామాల్లోని ప్రజలు సర్వాయి గ్రామపంచాయతీకి నడిచి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు రెండు గ్రామాలు దట్టమైన అడవుల్లో ఉండడం వలన పంచాయతీ మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు అభివృద్ధి పనులను పర్యవేక్షించాలన్న చిట్యాల, భూపతిపూర్ గ్రామాలకు రాలేని పరిస్థితి నెలకొంది. కాబట్టి తప్పకుండా చిట్యాల, భూపతిపూర్ గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలి. గతంలో ప్రత్యక పంచాయతీ ఏర్పాటు చేసిన సమయంలో చిట్యాల భూపతిపూర్, గ్రామపంచాయతీల ఊసే లేదు.

## ప్రజావాణి ధరఖాస్తులు
# సత్వరమే పరిష్కరించాలి

**మహబూబాబాద్, జూన్ 5, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బయ్యారం మండలం పెద్దచెరువు ఏడు బుర్రల పారకం కాలువ కింది రైతులు తమ పంటపొలాలకు వచ్చే నీటిపారకాన్ని అక్రమంగా గుర్తుతెలియని వ్యక్తులు చెడగొట్టి ఇబ్బంది పెడుతున్నారని విచారణ జరిపి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదులో కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 35వ వార్డు ప్రజలు వార్డులోని 20గుంటల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇల్లు కడుతున్నారని, చోరవచూపి అట్టి స్థలాన్ని దురాక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకొని ఆ స్థలంలో పార్కును నిర్మించాలని కోరారు. డోర్నకల్ మండలం రావిగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు కరెంట్‌షాక్ వలన చెయ్యిపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని, తనకు బార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని ఆర్థికంగా సహాయం అందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మేరీ లైఫ్ మేరా స్వచ్ షహర్ అనే కార్యక్రమంతోపాటు పట్టణాల్లో ముఖ్య కూడళ్లలో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను ఏర్పాటు చేశామని వీటి ముఖ్య



ఉద్దేశ్యం కాలుష్యానికి కారణం అవుతున్న ప్లాస్టిక్‌ను నిరోదించాలని, రీసైక్లింగ్‌కు అవకాశం ఉన్న ప్లాస్టిక్‌ను నిషేదించి పర్యావరణానికి తొడ్పడాలని, పచ్చదనంతో ఉన్న వాతావరణం నేడు చెట్ల నరికివేతతో పర్యావరణానికి హాని కల్గిస్తుందని ప్రజలు జీవనశైలిని మార్చుకొని అభివృద్ధికి తొడ్పాడాలని, కాలుష్య కోరల్లోంచి ప్రజలను, పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా అధికారులతో మున్సిపల్ కమీషనర్ కె.ప్రసన్నరాణి ప్రతిజ్ఞ చేయించారు. ప్రజావాణిలో మొత్తం 91ధరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికై ఆదేశించడమైందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జూన్ 11 ఆదివారం ఉదయం 10.30గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహించే గ్రూప్ వన్ పరీక్షల కోసం జిల్లాలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ నంబర్ 630 39 28 718ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ హెల్ప్‌డెస్క్ నెంబర్ ఏర్పాటు చేశామని హాల్ టికెటన్స్ డౌన్‌లోడ్ విషయంలో సెంటర్ల వివరాల కోసం ఇతర ఏ సమస్యలు ఉన్నా ఈ నెంబర్లలో సంప్రదించాలన్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జనగామ సెంటర్లలో ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించి విషయ సూచికలు ఏర్పాటు చేయనున్నట్లు కళాశాలలకు వెళ్లే దారిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వారి వద్దనుంచి తెలుసుకోవాలని అభ్యర్థులకు తెలిపారు.

# కవులతో సాహిత్య దినోత్సవ నిర్వహణపై కలెక్టర్ సమీక్ష సమావేశం





**ప్రభాతవార్త-హన్మకొండ**

ఈ నెల 11వ తేదీన తెలంగాణ సాహిత్య దినోత్సవం వేడుకలలో భాగంగా కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాకు చెందిన కవులతో సాహిత్య దినోత్సవ నిర్వహణపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు.కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు,రచయితలు, సాహితీ వేత్తలు హనుమకొండ జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు.తెలుగు,ఉర్ధూ,కవులు అందరు పాల్గొనే విధంగా చూడాలని అన్నారు.కవితలు 20 పంక్తులు,గరిష్ఠంగా 26 పంక్తులు మించకుండా ఉండాలన్నారు.కవితాంశం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించే సాహిత్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రగతి అనే కవితాంశంతో ఉండాలన్నారు. పంపించే కవితలు ఇంతకుముందు దినపత్రికలో, వార్తపత్రికలో, పుస్తకాలలో ప్రచురింపబడి ఉండకూడదన్నారు. కవులు తమ కవితలను ఈ నెల 9 తేదీన సాయంత్రం 4 గంటల వరకు వల్స పైడి వాట్సాప్ నంబర్ 9849459667కు తమ పేరు,చిరునామా,మొబైల్ నెంబర్‌తో సహా పంపాలని కోరారు.కవులు తమ కవితలను పంపించేటప్పుడు వాట్సాప్‌లో టైప్ చేసి పంపాలి లేదా రాత స్పష్టంగా అర్థం అయ్యేవిధంగా ఉండాలి అని అన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లాకు చెందిన ప్రముఖులు పాల్గొనే విధంగా చూడాలి అని అన్నారు.ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులుగా కవులు ప్రొఫెసర్ బన్న అయిలయ్య, విఆర్ విద్యార్థి, అనిశెట్టి రజిత, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, మహ్మద్ సిరాజుద్దీన్, వల్స పైడి, అస్నాల శ్రీనివాస్ వ్యవహరిస్తారన్నారు.

# అయ్యో పాపం మూగజీవాలు

## విద్యుత్ వైర్లకు తగిలి ఆరు పశువులు మృతి

## 11 కెవి లైన్‌కు ఎల్‌టి లైన్ తగిలి తెగిపడ్డ వైర్లు

## కన్నీటి పర్యాంతమైన చక్రవర్తి పల్లె బాధిత రైతులు

## నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతుల వేడుకోలు



**వెంకటాపూర్, జూన్ 5, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఆనందపురం గ్రామ శివారులో విద్యుత్ వైర్లు తెగిపడి ప్రమాదవశాత్తు పశువులు తగిలి ఆరు పశువులు మృతి చెందాయి. ఈ సంఘటనలో మృతి చెందిన పశువుల విలువ సుమారు రూ. 3 లక్షల 60 వేలు ఉంటుందని రైతులు తెలిపారు. తమ జీవనోపాధికి సంబంధించిన పశువులు మృతి చెందడంతో రైతులు అక్కడికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. వివరాలలోకి వెళితే., ఆనందపురం గ్రామం పోషమ్మగుడి సమీపంలో ఆదివారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ 11 కెవి లైన్‌కు ఎల్‌టి లైన్ విద్యుత్ లైన్ వైర్లు తగిలి వైర్లు తెగిపడ్డాయి. దీనిని సోమవారం ఉదయం మధ్యాహ్నం వరకు కూడా ఎవరు గమనించ లేదు. గ్రామానికి చెందిన పశువులు మేత కోసం అటుగా వెళ్లగా స్మశాన వాటిక వద్ద తెగిపడ్డ విద్యుత్ వైర్లు తగిలి ఆరు పశువులు మృతి చెందాయి. ఒద్దుల రాజిరెడ్డికి చెందిన రెండు పశువులు, కడారి రాజేందర్ కు చెందిన ఒక పశువు, తోట సాంబయ్యకు చెందిన ఒక పశువు, ఎర్ర రవికి చెందిన ఒక పశువు, భూక్య వెంకటేశ్వర్లకు చెందిన ఒక పశువు ప్రమాదంలో మృతి చెందాయి. విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి వెళ్లి బోరున విలపించారు. తమ జీవనోపాధికి చెందిన పశువులు మృతి చెందడంతో తాము రోడ్డున పడ్డామని ఆవేదన చెందారు. సమాచారం తెలుసుకున్న ఏఈ సురేశ్ ఆదేశం మేరకు లైన్ ఇన్స్‌పెక్టర్ సమి మ్రరెడ్డి, జెఎల్‌ఎం క్రిష్ణాకర్‌లు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. పోలీసులు, వెటర్నరీ డాక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. విద్యుత్ ప్రమాదంలో ఒకేసారి ఆరు పశువులు చనిపోవడంతో గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ భర్త అజ్మీర రాజు, ఎంపీటీసీ కందారపు మధూకర్ అక్కడికి చేరుకొని రైతులను పరామర్శించారు. కాగా బాధిత రైతులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు.

## పాప్కాపురంలో బడిబాట కార్యక్రమం



**ఏటూర్‌నాగారం రూరల్, ప్రభాతవార్త ::**
మండలంలోని పాప్కాపురంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులను చేర్పించాలని మౌళిక వసతుల కల్పన తదితర అంశాలపై రూపొందించిన కరపత్రాలు కొమురంభీంనగర్, పప్కాపురం గ్రామస్తులకు పంపిణీ చేస్తూ బ్యానర్, ప్రదర్శిస్తూ ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిండ్రులతో మాట్లాడి ప్రబుత్వ పాఠశాలలోనేతమ పిల్లలను చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు ఎం.డీ.సర్వర్ అహ్మద్, ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్ సమ్మక్క, ఇరుప రమేష్‌లు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పించిందని, ప్రతి ఒక్కరు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్నం భోజనం, అందిస్తారని పేర్కొన్నారు. మన ఊరు మన పాఠశాల అనే నినాదంతో గ్రామస్తులు అందరూ సహకరించి పాఠశాల అభివృదనఇధ పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ సహకరించి పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ) శ్రీధర్‌నాయక్, ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయురాలు సబిహ, అమతూర్ రెహమాన్, అంగన్‌వాడీ టీచర్ లలితకుమారి, విద్యార్థులు, కొమరంభీంనగర్ పాల్గొన్నారు.

## పశువులు చనిపోయిన రైతులను ఆదుకోవాలి

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్

**వెంకటాపూర్, జూన్ 5, ప్రభాతవార్త :**
మండలంలోని చక్రవర్తి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ఆనందపురంలో విద్యుత్ షాక్‌కు గురై 6 పశువులు చనిపోవడం బాధాకరమని బిజెపి వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్ అన్నారు. ఇటీవల వచ్చిన ఈదురు గాలికి 11 కెవి లైన్‌కు ఎల్‌టి లైన్ తగిలి వైర్లు తెగిపడ్డాయని ఆయన పేర్కొన్నారు. అటుగా వెళ్లిన పశువులు ప్రమాదవశాత్తు వైర్లకు తగిలి విద్యుత్ షాక్‌తో మరణించాయని, వీటి విలువ సుమారు 4 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి

## నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

**మంగపేట రూరల్, ప్రభాతవార్త :**
మంగపేట మండలం బోర్ నర్సాపురం గ్రామంలో గౌరారం వాగుపై నిర్మించిన వంతెనపై నుండి కారు అదుపు తప్పి వాగులో పడింది. ఆ కారును నడుపుతున్న నార సందీప్ మృతిచెందగా వారి మృతదేహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీవవైవిధ్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు, పీఏసీఎస్ నర్రా శ్రీధర్, బోర్ నర్సాంపూర్ గ్రామకమిటీ అధ్యక్షుడు రావుల రమణ, అధ్యక్షులు వెంకటమల్లు, మల్లూర్ దేవస్థాన డైరెక్టర్ యర్రంశెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
మండలంలోని దుంపలగూడెం 1 అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం కిషోర బాలికలకు అంగన్‌వాడీ టీచర్ సీ.హెచ్.దీప ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ .. కిషోర బాలికలు తీసుకునే ఆహారం వారి ఆరోగ్యం వారి వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ తదితర అంశాలపై పూర్తి శ్రద్ధ కనపరచాలని అన్నారు. మనం తీసుకునే ఆహారం పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం అందేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా ఇంట్రెస్ట్‌తో ఉండాలని అన్నారు. 11 నుండి 18 సంవత్సరాలలోపు బాలికలు పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భూక్యా వాణి, సరిత, ఆశ కార్యకర్త కిశోర బాలికలకు పాల్గొన్నారు.

## రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

**ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని పొర్కల పల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు 6 పశువులు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందగా విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ గ్రామానికి చేరుకొని రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏం ఘనకార్యం చేసిందని విద్యుత్ ఉత్సవాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆరు పశువులు కరంటు షాక్‌తో మరణించాయని అన్నారు. నష్టపోయిన రైతులకు ఒక్కో పశువుకు రూ. 60 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ములుగు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణారావు, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి. కారుపోతుల దేవేందర్, గూడెపు సంతోష్, తక్కళ్లపల్లి సుమన్ రావు తదితరులు ఉన్నారు.

## ములుగులో బహుజన జెండాను ఎగురవేస్తాం

**ములుగు రూరల్, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో వివిధ మండలాలకు చెందిన పలువురు బీసీ నాయకులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, గడ్డం భిక్షపతిగౌడ్ వీరితో పాటు బీసీ నాయకులు పలువురు ములుగు జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీఎస్పీ పార్టీలో చేఆరరు. వీరికి బీఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ ఐపీఎస్ (వీఆర్ఎస్) పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీఎస్పీ అనేది బీసీల పార్టీ అని, బీసీలకు రాబోయే ఎన్నికల్లో 60-70ఎమ్మెల్యే సీట్లును ఇచ్చి గెలిపించుకుని బీసీ జనగణన, 52 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని అన్నారు. బీసీల కోసం అగ్రవర్ణాల పార్టీలు ఇచ్చే బీసీ డిక్లరేషన్, బంధు పథకాలు కాదని రాజ్యాధికారం కావాలని తెలిపారు.ధ్యక్షుడు ఎంపెల్లి వీరస్వామి, నాయకులు పవన్‌కళ్యాణ్, శ్రీకాంత్, కిషోర్, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు


## విద్యుత్‌ఘాతంతో ఎద్దులు మృతి



**వెంకటాపూర్ (రామప్ప), ప్రభాతవార్త :**
చక్రవర్తి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని స్మశాన వాటిక వద్ద 11 కేవీ వైర్లు తెగిపడి ఉండగా అటువైపు మేతకు వెళ్తున్న ఆరుగురి రైతుల ఎద్దులు వైర్లకు తగిలి విద్యుత్‌ఘాతంగా మృతిచెందాయి. కడారి రాజేందర్, ఒద్దు రాజిరెడ్డి, ఎర్ర రవి, తోట సాంబయ్య, భూక్య వెంకటేశ్వర్లు, మొత్తం 6 ఎద్లు చనిపోవడం జరిగింది. రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల స్వాధీనం

### -ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు



**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి హైద్రాబాద్ పట్టణం వైపు ఏటూరునాగారం మీదుగా వెళ్తున్న పశువుల కంటైనర్‌ను స్థానిక ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆదివారం తెల్లవారుజామున ఏటూరునాగారం చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. ఎస్సై కథనం ప్రకారం పశువుల అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో హెడ్‌కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ సుధాకర్, ధృవ సిబ్బంది, అటవీ శాఖ చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేపట్టారు. రెండు వాహనాలలో మొత్తం 38 పశువులు తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని ఆరుగుపై కేసు నమోదు చేశామన్నారు. ఈ పశువులను భూపాలపల్లి మండలం రాంపూర్ గోశాలకు తరలించారు.

## అభివృద్ధి పనుల మాసపత్రిక ఆవిష్కరణ



**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో ఈ తొమ్మిదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచురించిన సంక్షేమ కార్యక్రమాల మాసపత్రికను బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సోమవారం రాత్రి గూడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించే లక్ష్యంతో ప్రచురించిన ఈ మాసపత్రికను ప్రజల ముందుకు తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వల్లెపు నాగరాజు, పెసరి శివ, భూక్య సురేష్‌నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎడ్ల రమేష్, బోడ ఎల్లయ్య, ఒగ్గుల విజయ్, పాల్గొన్నారు.

## బొడ్రాయి పునఃప్రతిష్టపై సమావేశం

**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**
గూడూరు పట్టణంలో బొడ్రాయి పునఃప్రతిష్ట ప్రతిపాదన గురించి చర్చించేందుకు ఈనెల 7న గ్రామపంచాయతి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. గ్రామపంచాయతి పరిధిలోని ప్రజలతో చర్చించి ఈ విషయంపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, అందువల్ల గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, కులసంఘాల పెద్దలు, ముఖ్య నాయకులు ఆరోజు ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి హాజరై తెలియజేయాలని కోరారు.

# చెరువు పండగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

## -ఎంపిపి, జడ్పీటీసీలు



**చిట్యాల, జూన్ 5, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చేపట్టనున్న గ్రామ గ్రామాన చెరువు పండగ కార్యక్రమాన్ని వజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మీ, ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు పిలుపునిచ్చారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్పంచ్, ఎంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎంపిపి, జడ్పీటీసీలు దావు వినోద, గొర్రె సాగర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెరువులను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. చెరువుల మరమ్మతులతో భూగర్భ జలాలతో సాగు, తాగునీటి కొరత తీరిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో గురువారం ప్రతి గ్రామ, పల్లె చెరువు పండగ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. గ్రామస్థులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ప్రతి చెరువు వద్ద పండగ వాతావరణం ఉట్టిపడేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ సుమన్, ఐబి ఏఈ దిలీప్, ఏపిఓ హాలిం, ఏపిఎం మంజుల, ఎంపీఓ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మీ ప్రజాప్రతినిధులచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేపట్టారు.

# తెలంగాణలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టడం ఖాయం



## -టిపిసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు
## -మండల నూతన కమిటీ నియామకం

**చిట్యాల, జూన్ 5, ప్రభాతవార్త**
తెలంగాణలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని టిపిసీసీ కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని జూకల్ బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు తిరుపతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా గండ్ర సత్యనారాయణ రావు, ఐత ప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన జూడో హత్సే హత్ యాత్ర దేశ వ్యాప్తంగా పార్టీలో పెనుమార్పులు తీసుకు వచ్చిందని తెలిపారు. ప్రజా సంకట పాలన చేస్తున్న కల్వకుంట్ల కుటుంబంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కర్ణాటక ఎన్నికల ఫలితాలు రిపీట్ కావడం ఖాయమని జోష్యం చెప్పారు. అభివృద్ధిని విస్మరించిన సీఎం కేసిఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించి పార్టీ అభివృద్ధికి దోహదపడాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం మండల నూతన కమిటీని నియమించినట్లు తెలిపారు. అధ్యక్షుడిగా రెండవ సారి గూట్ల తిరుపతి ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా గడ్డం కొమురయ్య, కర్రు ప్రతాప రెడ్డి, తాళ్ల సత్యం, ఉపాధ్యక్షులుగా మోర్తాల వెంకట్ రెడ్డి, దొంతి రాంరెడ్డి, బండి భగవాన్ గౌడ్, కోశాధికారిగా అలువాల సాంభయ్య, అనుబంధ సంఘాలను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, డెబ్బెట రమేష్, శంకర్ గౌడ్, రత్నం అంకూష్, ప్రభాకర్, గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, శ్రీకాంత్, ఓం సమ్మయ్య, సర్వోతం, ఎంపిటీసీ డెబ్బెట అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి





## -ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి
## -తాడిచర్ల ఓసిపీలో ఉద్యమంలా హరితహారం

**మల్హర్‌రావు, జూన్ 5, ప్రభాతవార్త**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని మండలకేంద్రమైన తాడిచర్ల ఏఎమ్మార్ ఓసిపి మైన్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం తాడిచర్ల ఓసిపి బ్లాక్-1 పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఓసిపీ ఆవరణలో కంపెనీ అధికారులతో కలిసి పెద్ద ఎత్తున వివిధ రకాల మొక్కలను నాటారు. ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..మొక్కల పెంపకం, రక్షణ ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మొక్కల పెంపకంలో అందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. వాతావరణంలో కాలుష్యాన్ని నివారించేందుకు వచ్చని చెట్లు ఎంతో దోహదపడుతాయని ఈసంవత్సరం ఓసిపీలో నాటిన మొక్కలను నిరంతరం పర్యవేక్షిస్తూ వంద శాతం వాటి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వారి వెంట డిప్యూటీ హెడ్ చంద్రమౌళి, మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సేఫ్టీ అధికారి సురేష్ బాబు, పిఆర్ఓ మల్లేష్, రామ్ కుమార్, రవీందర్, రవి కుమార్, అభిషేక్, తిలక్, సర్వోత్తమ్, కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం

## -తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ



**మల్హర్‌రావు, జూన్ 5, ప్రభాతవార్త**
చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సంపూర్ణ పౌష్టికాహారం అందుతుందని తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ అన్నారు. సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రమైన తాడిచర్లలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ సుంకరి సత్యనారాయణ అధ్యక్షతన అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రాలను సంపూర్ణ పోషణ కేంద్రాలుగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. సూపర్‌వైజర్ సరస్వతి మాట్లాడుతూ..మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని తెలియజేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# కాటారం వార్త



# బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

## -ఉత్సవ నిర్వాహణ కోసం రూ.25వేల విరాళం

**చిట్యాల, జూన్ 5, ప్రభాతవార్త**
మండలంలోని పాశిగడ్డ తండాలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి, భూలక్ష్మీ, బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హాజరయ్యారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్థులంతా పాడి పంటలతో సుఖ సంతోషాలతో విరాజిల్లాలని వేడుకున్నారు. అనంతరం ఆలయ విగ్రహాల ప్రతిష్ఠ కోసం రూ.25వేల విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని వాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

## -ఏపిఓ గిరి హరీష్



**మల్హర్‌రావు, జూన్ 5, ప్రభాతవార్త**
మండలంలోని జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఎ న్ ఆ ర్ ఈ జి ఎ న్ , 100రోజుల ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ గిరి హరీష్ తెలిపారు. సోమవారం మండల కంద్రమైన తాడిచర్ల పంచాయతీ పరిధిలోని పెంజెరువులో ఫిష్ బ్రీడింగ్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కూలీలతో ఏపిఓ మాట్లాడారు. ఫిష్ బ్రీడింగ్ పనులు చేయడం వలన చేపల పెంపకానికి అనుకూలంగా ఉంటుందని కూలీలకు వివరించారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ కాల్వ సుమలత, మేట్స్ సంధ్యారాణి, సదయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# సహచరుడికి..స్నేహితుల ఆర్థిక సహాయం



**చిట్యాల, జూన్ 5, ప్రభాతవార్త**
మండలంలోని అం దుకుతండా గ్రామా నికి చెందిన దాసరవు మోహన్‌కు తన తోటి స్నేహితుల ఆర్థిక సహాయం చేసి తమ ఔదార్యాన్ని చాటు కున్నారు. గ్రామా నికి చెందిన మోహన్ తండ్రి భూషణం ఇటీవల అనారోగ్యం కారణాలతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మోహన్ సహచర మిత్రులు మూడెత్తుల మహేందర్, గురుకుంట్ల కిరణ్, బుర్ర అనిల్, బండి సురేష్, నోముల వేణు, నేపాలి రాకేష్ మిత్రులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.19వేల ఆర్థిక సహాయాన్ని మోహన్‌కు అందించారు. కార్యక్రమంలో రేణిగుంట్ల రాము, కల్వచర్ల కిషోర్ పాల్గొన్నారు.

# ఘనంగా విద్యుత్ విజయోత్సవ సంబురాలు

**-రెప్పపాటు అంతరాయం లేని విద్యుత్‌ను అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది**

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**





ప్రభాతవార్త - హన్మకొండ:

తెలంగాణ వస్తే అంధకారమన్న అసత్య మాటాలకు స్వస్తి చెప్పి రెప్పపాటు లేని 24 గంటల విద్యుత్‌ను వినియోగదారులకు అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ భవన్‌లో విద్యుత్ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్‌విప్ పాల్గొని మాట్లాడుతూ నాడు అహంకారపు మాటలు-అదకారానికి స్వస్తి చెప్పి నేడు స్వపరిపాలనలో వెలుగులు విరజిమ్ముతున్నాయన్నారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు, నాడు పవర్ హాలిడేలు, నేడు పవర్ ఫుల్ డేలు, నిత్య కోతల నుండి నిరంతర వెలుగులు, నేను విద్యుత్ ఉద్యోగి బిడ్డను మీలో ఒక కుటుంబ సభ్యుడిగా వచ్చాను. నిరంతరం పని చేసే వారు విద్యుత్ ఉద్యోగులు, విద్యుత్ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఉచితంగా కల్పించడం జరిగిందన్నారు. నాడు కరెంటు కోసం ధర్నాలు, సబ్ స్టేషన్ల ముట్టడిలు, నేడు నిరాంతరాయ విద్యుత్, విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన విప్లవాత్మక చర్యలే కారణమన్నారు. విద్యుత్ ఉప్పత్తిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ, తెలంగాణ ప్రజల తలసరి విద్యుత్ వినియోగం దేశ తలసరి వినియోగం కంటే ఎక్కువ అన్నారు. యావత్ భారతదేశంలో కరెంటు కోతలు లేని ఒకే, ఒక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాడికి ఉన్న స్థాపిత విద్యుత్ సామర్థ్యాం కేవలం 7,778 మెగావాట్లు మాత్రమే. కేసిఆర్ ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా నేడు మన రాష్ట్రం కలిగి ఉన్న స్థాపిత విద్యుత్ సామార్థ్యం 18,567 మెగావాట్లు. వృత్తి కులాలకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత తెలంగాణ సర్కారుకే సొంతమన్నారు. ఈ కార్యక్రమంలోఎ ఎన్‌పిడిసిఎల్ సీఎండి గోపాల్‌రావు, కలెక్టర్ సీక్తపట్నాయక్, కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, ఎస్సీ వెంకటనారాయణ, డీఈలు విజేందర్‌రెడ్డి, దర్శన్, ఏడీఈలు సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్, కిషన్, విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ భవన్‌లో....**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు విద్యుత్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తర్వాత నాడు నేడు విద్యుత్ రంగంపై విశదీకరించారు. టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఏనలేని ప్రగతి సాధించి వినియోగదారులకు సేవలు అందించడంలో ముందు ఉంటూ ఎల్లప్పుడు నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి కంకణ బద్దులై ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.వెంకటేశ్వరావు, పి.గణపతి, పి.మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, విఅండ్‌ఏపీటిఎస్ సివిబిఐ జనార్ధన్, సిజియం రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరీ కే.రమేష్, జియంలు ప్రభాకర్, గిరిధర్, అన్నపూర్ణ శ్రావణ్‌కుమార్, మనోహరస్వామి, దేవేందర్, శ్రీనివాస్, వేణుబాబు, సత్యనారాయణ, నాగప్రసాద్, కంపెనీ కార్యదర్శి కే.వెంకటేశం, ఎస్ఈ సివిల్ అంకుస్ అకౌంట్స్, ఇంజనీర్ పీఅండ్‌జీ, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలి

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త - హన్మకొండ:

ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని హన్మకొండ జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ ప్రజావాణిలో జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా అడీషనల్ కలెక్టర్, ట్రేనీ కలెక్టర్ శ్రద్ద శుక్లా, డీఆర్‌డీవో, పీడీ శ్రీనివాస్‌లు దరఖాస్తులను తీసుకొని వీటిపై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈప్రజావాణిలో మొత్తం 74 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీపీవో జగదీశ్వర్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవిలత, కలెక్టర్ ఏవో కిరణ్‌ప్రకాష్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలి

ప్రభాతవార్త - హన్మకొండ:



బ్రిజ్ భూషన్‌శరత్‌సింగ్ వేదింపులకు వ్యతిరేకంగా అతనిని శిక్షించాలని గత ఐదు నెలలుగా ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లకి న్యాయం చేయాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రధానమంత్రి నరేంద్రమోడికి లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ 30మంది రెస్లర్లు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫన ఇండియా అధ్యక్షుడైన బ్రిజ్‌భూషన్ మహిళా రిజర్లను లైంగికంగా వేదించడానికి ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకునే వరకు ప్రభుత్వము బ్రిజిభూషనంపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోషనీయమన్నారు. భవిష్యత్తులో మహిళా రెజ్లర్లపై వేధింపులను నియంత్రించడానికి మహిళా రెజ్లర్ల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేధిక నాయకులు ధారబోయిన సతీష్, చిన్నాల యశ్వంత్‌యాదవ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

రాయపర్తి, జూన్ 5, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని ఐకేపీ సీఏలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలను ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఏపిఎం అశోక్ గౌడ్ పంపిణీ చేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే

పర్వతగిరి, జూన్ 5, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాంటాలు నిర్వహించిన ధాన్యాన్ని తరలించడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. దీంతో సివిల్ సప్లై డిఎంతో ఫోన్లో మాట్లాడి మంగళవారం వరకు ధాన్యం బస్తాలు అన్ని లిఫ్ట్ చేస్తారని హామీ ఇచ్చారని రైతులతో చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్కా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతుంటే టిఆర్ఎస్ నాయకులు ఉత్సవాలు చేసుకుంటూ ఎంజాయ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం




**- బీకేయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు**

ప్రభాతవార్త - హన్మకొండ

ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని బికేయ ంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్ర ాములు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధిహామి చట్టం పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాల యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ ఉపాధి పనులకు నిధులలో కోత పెడుతూ కోట్లాది మంది వ్యవసాయ కూలీల జీవితాలతో చెలగాట మాడుతున్న మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడకపోతే గద్దె దిగడం ఖాయమన్నారు. ఇప్పటికైనా రెండు లక్షల 70వేల కోట్ల నిధులు కేటాయించి సంవత్స రంలో 200 రోజులు గ్రామీణ, పట్టణ పేదల కు పనులు కల్పించి రోజుకు 600 రూపాయ కూలీ ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసి యా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మంచినీరు, మెడికల్‌కిట్టుటెంట్ సదుపాయాలు కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యుతు మోతె లింగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల ఎల్లేష్, ముని గాల బిక్షపతి, గుమ్మడిరాజుల రాములు, డిబి ఎఫ్ కార్యదర్శి చుంచు రాజేందర్, అధ్యక్షులు మాదాసి సురేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు. ఎ.రామచం ద్రరావు, బొట్టు బిక్షప తి, మాలోతు శంకర్‌నాయక్, బి.రాజమణి, రజిత, సుమన్, భద్రయ్య పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విద్యుత్ సంబరాలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్**

**నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న వేడుకల్లో నాల్గవ రోజు తెలంగాణ విద్యుత్ సంబరాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్యలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణ ప్రాంతం ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన నాటి నుండి విద్యుత్ రంగ సేవలు మరింత విస్తృత



మయ్యాయని, అంతరాయం లేని విద్యుత్‌ను అందించడంతో పాటు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తూ రైతుల అభ్యున్నతికి విద్యుత్ శాఖ చేయూతనందిస్తుందన్నారు. అంతేగాక కుల వృత్తి దారులకు 250 యూనిట్ల విద్యుత్‌ను అందిస్తూ వారి ఆదాయాన్ని మెరుగు పరుస్తుందన్నారు. నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, కరెంటు కోతల నివారణ, విద్యుత్ సామార్థ్యాన్ని పెంచి తెలంగాణ పరిశ్రమలకు అనువైన సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దేశంలో విద్యుత్ అంతరాయం లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ముందజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ట్రాన్స్‌కోడీఈ సదానందం, ఏసీపీ సంపత్‌రావు, తహసీల్దార్ రామ్మూర్తి, స్థానిక ఎంపిపి మోతె కళావతి, డివిజన్‌లోని పలు మండలాల ఎంపిపిలు ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలపై అవగాహన

**దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని డీఈ రామకృష్ణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అధి కారులకు, ప్రజాప్రతినిధులకు ఊరుర చెరువుల పండుగపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఊరూరా చెరువు పండుగను ఘనంగా నిర్వహించాల న్నారు. శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పిఆర్‌ఎఇ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ రవికుమార్, సమాఖ్య అధ్యక్షురాలు లలిత, ఏవో దయాకర్, డాక్టర్లు, రామ్మోహన్, బాలాజీ, శారద, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, ఏపిఎం రాజ్‌కుమార్, ఏపీవో శ్రీనివాస్, ఏఇ సతీష్, సర్పంచ్ చుక్క రమేష్, పంచాయతీ కార్యద ర్శులు వైనాల రాజు, వినోద్‌కుమార్, సంతోష్, రమేష్, పృధ్విరాజ్, అశోక్‌రెడ్డి, సరిత, యాస్మిన్,



రజియా, సరిత, కొండాయిల్‌రెడ్డి,పులి రఘుపతి, ప్రవీణ్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి



**నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త**

పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. 25 ఎకరాల భూస్వామికి అసైన్డ్ చేసిన ప్రభుత్వ భూమిని పీవోటి యాక్టు ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నర్సంపేట పట్టణంలో 601/1 ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని 25 ఎకరాల భూ స్వామి అయిన బైరబోయిన వెంకటయ్యకు అసైన్డ్ చేసిన ప్రభుత్వ భూమిని పీవోటి యాక్టు ప్రకారం ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపిఎం జిల్లా కమిటీ హనుమకొండ శ్రీధర్, నర్సంపేట కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, ఇప్ప సతీష్, నాయకులు ఎండి ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, జగన్నాధం కార్తిక్, తాళ్లపెల్లి ప్రవళిక, ఈ.బాబు, గణిపాక ఇంద్ర, నాగమణి, లక్ష్మి, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురంలో బోరుపంపు నిర్మాణ పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త**

మండలంలోని లింగాపురం గ్రామంలో సోమవారం బోరుపంపు నిర్మాణ పనులను ప్రారంభమయ్యాయి. ఈ మేరకు బాలవికాస సంస్థ వారి సహకారంతో గ్రామంలోని పోచమ్మ దేవాలయం, యాదవ కాలనీ మేగ్యతండాలో చేపట్టిన బోరుపంపు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నీటి ఎద్దడి తీర్చేందుకు బాలవికాస స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రజల జీవన విధానం నీటితోనే ముడిపడి ఉన్నందున అట్టి నీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. అలాగే ఇలాంటి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, వార్డు సభ్యులు, స్థానికులు, సంధ్య, రమాదేవి, కొమురమ్మ, విజయ, శంకరలింగం, అజ్మీర శ్రీను, మేర్గు యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ కేసిఆర్‌తోనే సాధ్యం

**నల్లబెల్లి, జూన్ 5, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే, ఆరోగ్య తెలంగాణ సాధించడమే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని ఎంపిపి ఉడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో అనారోగ్యంతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాదితులకు సోమవారం చెక్కుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేనంతగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎక్కువగా ఆర్ధిక చేయూతను బాదితులకు అందించిందని గుర్తు చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో అనారోగ్య బాదితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కల్ప తరువుగా బాదితులకు అందుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం బాదితులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గంద్యె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, నాగరాజుపల్లి సర్పంచ్ గోనె శ్రీదేవి, వివిధ గ్రామాల అనారోగ్య బాదితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది

**నల్లబెల్లి, జూన్ 5, ప్రభాతవార్త**

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన నల్లబెల్లి మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి తల్లి గోమ్లి ఇటీవల మృతిచెందడంతో సోమవారం దశదిన కర్మ జరుగగా ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మహబూబాబాద్ మాజీ ఎంపి అజ్మీర సీతారామ్‌నాయక్ హాజరై ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి వెంట ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నాయకులు మామిండ్ల మోహన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్‌ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

**-మొక్కలు నాటిన ఏసిపి**




**నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త**

పర్యావరణాన్ని పరిరక్షించడం సమాజంలో ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత గుర్తించాలని ఏసీపీ సంపత్‌రావు అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని ఏసీపీ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ వేత్త గోక రామస్వామి, స్వచ్ఛం సంస్థల బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్, బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణంలో భాగమైన గాలి, నీరు, భూమిని కలుషితం చేయకుండా అన్ని రకాల కాలుష్య నివారణకు మొక్కలు నాటి సంరక్షించడే సరైన మార్గమని చేయి చేయి కలుపుదాం ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. భవిష్యత్ తరాలను కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ బాధ్యులు మైసా వసంత, ఫారెస్ట్ రిటైర్డ్ డీఆర్వో కుమారస్వామి, కల్వచర్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి- కలెక్టర్

**నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త**



వార్షభావ నేపథ్యంలో ఆలస్యం చేయకుండా వచ్చిన ధాన్యాన్ని త్వరగా దింపుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మిల్లర్లను ఆదేశించారు. సోమవారం నర్సంపేట మండలం రాజుపేటలోని హరి, హేమాత రైస్ మిల్లర్లను కలెక్టర్ ఆస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్‌మిల్లను దింపుకోవాలని వారి మిల్లులను నిల్వ సామార్ధ్యం సరిపోకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే ఎక్కువ మంది హమాలీలను పెట్టుకొని ధాన్యాన్ని త్వరగా దింపుకోవాలన్నారు.

## హరితహారం మొక్కలను నరికితే చట్టపరమైన చర్యలు

**దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త**

హరితహారం మొక్కలు నరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి కొండాయిల్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో సోమవారం ఒక ప్రకటణలో తెలిపారు. కేశవపురం రోడ్డుకు హరితహారం మొక్కలను రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటాలన్నారు. ఆవాల రాజేశ్వర్‌రావు, మేయిన్‌రోడ్డుకు ఇరువైపుల మొక్కలను ద్వంసం చేసి కాల్చివేయడం జరిగిందన్నారు. మొక్కలను ద్వంసం చేసిన వారికి అపరాద రుసుము రూపాయలు ఆరువేలు చెల్లించాలని నోటీసులు అందజేశారన్నారు. హరితహారం మొక్కలను నరికినా కాలపెట్టిన ద్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## చర్యలవైపు అడుగులు పడేనా

**ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:**

ప్రభుత్వ ప్రవైటే భూములలో నెక్కొండ పర్వతగిరి మండలం చంద్రుగొండ చింత నెక్కొండ శివారు గల భూములలో భూ బకాసరుడు 50 ఫీట్ల వెడల్పుతో రోడ్డును చదును చేసి అక్రమంగా భూములను లాక్కొని కేసులు పెట్టడానికి సిద్దంగా ఉండి వారిని భయబ్రాంతులకు గురి చేస్తూ మట్టి రోడ్ల నిర్మాణం ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతో రోడ్ల నిర్మాణం చేపడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వారిని రోడ్డు పాలు చేస్తూ మట్టి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయడం జరుగుతుంది. నెక్కొండ, పర్వతగిరి మండలాల తహసీల్దార్‌లు జాయింట్ సర్వే చేసి అక్రమంగా రోడ్డును వేస్తున్న భూమిని రైతులకు నష్టం జరగకుండా వారి యొక్క భూమిని వారికే అప్పచెప్పాలని కోరుతున్నారు.

# ములుగు వార్త

## నీటిపారుదల శాఖ ఛీఫ్ ఇంజనీర్‌ను కలిసిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



ములుగు రూరల్, ప్రభాతవార్త : శనివారం హైద్రాబాద్‌లో నీటిపారుదల శాఖ ఛీఫ్ ఇంజనీర్ మురళీధర్ రావును ములుగు ఎమ్మెల్యే సీతక్క కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ గంగారాం మండలాల ప్రజలు సాగునీరు లేక పంటలు పండక రువు కోరల్లో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఉందని, తలాపునే గోదావరి ఉన్న మా ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వడం లేదని కొత్త గూడ, గంగారం మండలాలకు సాగు నీరు, త్రాగునీరు అందించుటకు పాకాల చెరువుల్లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయమై సానుకూలంగా సందర్భంగా మురళీధర్ మీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ములుగు ఏజెన్సీలో రద్దు చేసిన అంకన్నగూడెం బస్సు సర్వీసులను పునఃరుద్ధరణ చేయాలి

### -సీపీయం ఆధ్వర్యంలో ధర్నా

ములుగు రూరల్, ప్రభాతవార్త :



ఏజెన్సీలో రద్దు చేసిన అంకన్నగూడెం బస్సు సర్వీసులను అన్నింటిని యధావిధిగా నడిపించాలని సీపీయం ఆధ్వర్యంలో రాయినిగూడెం బస్టాండ్ సెంటర్‌లో ధర్నా ఇర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీయం ఏజెన్సీ ఏరియాలో నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ .. గత 20 రోజుల నుండి ప్రైవేటు బస్సు రద్దు కావడంతో ప్రైవేటు వాహనాల్లో ప్రయాణి చేస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రజలు ప్రయాణి చేస్తున్నారని రవిగౌడ్ ఆరోపించారు. ఇంతకు ముందు అంకన్నగూడెం బస్సులు 11 ట్రిప్పులు ప్రయాణికులకు అనుకూలంగా వచ్చేవని అన్నారు. డీఎంలు మారినప్పుడల్లా సమయాలు మార్చుతూ డబ్బులు వస్తా లేవు అనే పేరుతో బస్సులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రైవేటు బస్సుతో పాటు స్పెషల్ ఆఫ్ బస్సు యధావిధిగా నడిపించాలని డీఎం ఆర్ఎంలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది ఆలయ ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు, కల్తీ నవీన్, ప్రశాంత్, విక్రమ్, వజ్జ సాంబయ్య, కల్తీ వెంకటేశ్వర్లు, కోటూరి నగేష్, స్వామి, కొమ్మక్క, నర్సక్క, పద్మ, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

### -సబ్ రిజిస్టర్ తస్లీమా మహ్మద్



ములుగుటౌన్, ప్రభాతవార్త : భావితరాల భవిష్యత్తు కోసం ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన కొత్త పెళ్లి జంటలకు మ్యారేజ్ సర్టిఫికేటల్‌తో పాటు మొక్కలు అందజేశారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ .. ప్రస్తుత ఆధునిక జీవన విధానంలో చెట్లను నరకడం, ప్లాస్టిక్ వాడకం వలన కాలుష్యంతో అనారోగ్యాల భారిన పడుతున్నామని, ఇలానే కొనసాగితే మానవ మనుగడే కనుమరుగవుతుందని తస్లీమా అన్నారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా వ్యవహరించి, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తస్లీమా అన్నారు.

## పోలీసు కుటుంబాలకు బడాకాన నిర్వహించిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

### -ఆటపాటలతో పోలీసు పిల్లలు అదరహో అనిపించిన చిచ్చరపిడుగులు

ములుగుటౌన్, ప్రభాతవార్త :: ప్రజారక్షణలో ఎల్లప్పుడూ నిమగ్నమై కొన్ని సందర్భాలలో తమ కుటుంబాలకు తమ పిల్లలకు సైతం దూరమై కష్టతరమైన పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ప్రజలకు కష్టం వస్తే నేనున్నానంటూ సేవలు అందించే ఒకే ఒక్క వ్యక్తి పోలీసు. పండుగలకు సైతం తమ కుటుంబాలతో కలిసి ఉండలేని పోలీసులకు మొత్తం పోలీసు కుటుంబాలకు ఒకే వేదికపై చేర్చి వారి కష్టం మరిచిపోయేలా భార్యా పిల్లలు సైతం గర్వపడేలా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పోలీసు కుటుంబాలకు బడాఖానా నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీల గార్డెన్స్ నందు బడా ఖానా నిర్వహించిన జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన జిల్లా కలెక్టర్




కృష్ణఆదిత్య, అతిదులుగా ఐటిడిఏ పీవో అంకిత్, ఓఎస్డీ అశోక్‌కుమార్, ఏఎస్పీ ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోరిక గోవిందనాయకన, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన బడాకాన చూపరులకు కనువిందు చేశాయి. జిల్లా ఎస్పీతో సహా అతిథులందరూ కార్యక్రమం ఆద్యాంతం పోలీసు కుటుంబాలలోని పిల్లలతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం నో యువర్ హీరోస్‌లో భాగంగా ధైర్యసాహసాలతో ప్రకృతి విపత్తుల్లో సైతం ప్రాణాలకు తెగించి సేవలందించిన పోలీసులకు జిల్లా ఎస్పీ సన్మానించారు. సీఐ వెంకటాపురం శివప్రసాద్, ఎస్సై తాడ్వాయి వెంకటేశ్వర్లు, ఎస్సై మంగపేట, తహీర్‌బాబా, ఎస్సై వెంకటాపురం తిరుపతిరావు, బీడీ టీం కానిస్టేబుల్ సుధాకర్, ఎస్పీచే సన్మానం అందుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన కార్యక్రమం భోజనాలతో ముగిసింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, సీఐ ములుగు రంజితకుమార్, సీఐ వెంకటాపురం శివప్రసాద్, సీఐ సిసిఎస్ రవీందర్, సీఐ వసరా శంకర్, ఎస్సై మంగపేట తహీర్‌బాబా, ఎస్సై వెంకటాపురం తిరుపతి రావు, ఎస్సై పేరూర్ హరీష్, ఎస్సై కన్నాయిగూడెం సురేష్, ఎస్సై తాడ్వాయి వెంకటేశ్వర్లు, ఎస్సై ములుగు పవన్‌కుమార్, ఎస్సై వెంకటాపూర్ తాజుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వే చేసిన ప్రతి సెంటు భూమికి పట్టా ఇవ్వాలి

### -ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్

ములుగు రూరల్, ప్రభాతవార్త : పోడు భూముల సర్వేలో భాగంగా సర్వే చేసిన ప్రతి సెంటు భూమికి పట్టా ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్ అన్నారు. సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్‌ను కలుద్దామని వచ్చారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో పోడు దరఖాస్తులు తీసుకోమని అధికారులు అన్నారని అన్నారు. దీంతో కలెక్టర్ ఆఫీసు ముందు పోడు బాధితులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గొంది రాజేష్ మాట్లాడుతూ .. 1990 నుండి పోడు భూమిని సాగుచేసుకుంటున్న వారి భూమిని అంతకు ముందు నుండి సాగుచేసుకుంటున్న వారి భూమిని సర్వే చేసి కూడా తుది లిస్టులో వారి పేర్లను తొలగించడం జరిగిందని, లిస్టులో పేర్లు రాని పోడు సాగుదారులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే వాటిని తిరస్కరిస్తున్నారని, పోడుభూముల పట్టా కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవద్దని సూచనలు ఇవ్వడం గమనార్హం అని అన్నారు. ఎఫ్ఆర్‌సీ చైర్మన్ యొక్క ధరఖాస్తును కూడా పరిశీలించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా పోడు భూములకు పట్టాలు లేక ఆదివాసీ గిరిజనులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని ముఖ్యంగా ఫారెస్టు అధికారుల నుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం పట్టాలు లేక నాగళ్ళతో దున్నే శక్తి లేని వారు ట్రాక్టర్లతో దున్నుకున్న అవకాశం కోల్పోయారని అన్నారు. కొత్తగా పోడుభూముల సర్వేతో పట్టాలు వస్తాయని భూమిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగుచేసుకుంటామని గిరిజనులు ఆశించగా వారి ఆశలపై ప్రభుత్వం నీళ్ళు చల్లించని ఆయన



అన్నారు. సర్వేలో కూడా అనేక లోపాలు జరిగాయని అన్నారు. వాటిలో ముఖ్యమైనది శాటిలైట్ విధానం వాటిని సరిచేసి పునఃసర్వే చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘంలో గతంలోనే చెప్పిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. లోపాలను సవరించేంత వరకు పట్టాలు పంపిణీ చేయవద్దని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊకే ప్రభాకర్, బండా సారయ్య, అలెం పాపారావు, మడి మధు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం

ములుగు, జూన్ 5, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జూన్ 6వ తేదిన ఉదయం 11 గంటలకు తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర సాధన నుంచి నేటి వరకు ఐటి, పారిశ్రామిక రంగంలో ప్రవేశపెట్టిన పథకాల గురించి రాబోయే కాలంలో మరింత అభివృద్ధి దిశగా నడుచుటకు సూచనలు తెలియజేయనున్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, స్వయం సహాయక బృందాలు, మెప్మా మహిళా సంఘాలు, ఐటి రంగ సంస్థలు, ఐటి రంగంలో పనిచేసే ఉద్యోగులు తదితరులు పాల్గొనాలని వారు కోరారు.

## రామప్పలో ఏర్పాట్లను పరిశీలించిన జడ్పీ చైర్మన్

ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :



ఈ నెల 7వ తేదిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ సందర్శనానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ వస్తున్నందున ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి సోమవారం ఏర్పాట్లపై సమీక్షించారు.

## ములుగులో నాలుగవ తరగతి ఉద్యోగుల సమావేశం

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ సింగ్

### టిఎన్‌జిఓస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు

ములుగు, జూన్ 5, ప్రభాతవార్త :



తెలంగాణ క్లాస్ నాలుగవ తరగతి ఎంప్లాయిస్, అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ సోమవారం స్థానిక ఎస్సీ హాస్టల్‌లో సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా ఇండ్ల స్థలాలు, కాంటింజెంట్ వర్కర్స్ వారి జీతాల పెంపు, సంఘ భవనం స్థలం గురించి మాట్లాడటం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారాని ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని అన్నారు. వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని, కాంటింజెంట్ వర్కర్స్ జీతాలు పెంచాలని, సంఘం భవనానికి స్థలం కేటాయించాలని ఆయన తెలిపారు. టీఎస్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు మాట్లాడుతూ ఉద్యోగులు అందరు సంఘటితంగా ఉండాలని, ఒకరికొకరు సహకారంతో ఉంటూ తమ హక్కుల సాధనకు కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్. నాగయ్య, సెక్రటరీ వి. రాజేందర్, జాయింట్ సెక్రటరీ సాజిద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎన్. రాజేశ్, మాజీ అధ్యక్షులు కె. సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 7న మంత్రి కేటీఆర్ రాక

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు సత్యవతి రాథోడ్, దయాకర్ రావు

## వివిధ శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం



**ములుగు/ములుగుటౌన్, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ఈ నెల 7న ములుగు కు రానున్నారు. ములుగు పర్యటనను పురస్కరించుకొని చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేయనున్నారు. కేటిఆర్ రాక సందర్భంగా ములుగులో ఏర్పాట్లను స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ కవితలు పరిశీలించారు. తదనంతరం ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 7 ములుగుకు రానున్నారని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయానికి రూ. 65 కోట్లు, కోటి రూపాయలతో మేడారం శాశ్వత ప్రాతిపదికన 10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు చేయనున్నారని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో 30 లక్షల నిధులతో గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన, సిసి రోడ్ల ప్రారంభోత్సవం చేయనున్నారని పేర్కొన్నారు. రామప్ప లో అదే రోజు ఇరిగేషన్ డే గోదావరి జలాలకు పూజలు చేయానున్నారని తెలిపారు. ములుగు జిల్లా సాధన హైస్కూల్ ప్రక్కన ప్రాంగణంలో బహిరంగ సభ సుమారు 10 వేల మందితో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ సభలో రెండో విడత గొర్రెల పంపిణీ 125 యూనిట్లు పంపిణీ చేయనున్నారని ఆయయన తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడు ను పరిశీలించి సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను మంత్రి సందర్శించారు. ములుగు గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవరావు పల్లె వద్ద నిర్మించిన స్మశాన వాటికను, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయనున్న శిలాఫలకాల స్థలిని పరిశీలించారు. ఆ తరువాత ఎంపీడీఓ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని, బండారుపల్లి గ్రామ శివారులో నిర్మించే సేవాలాల్ భవన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్‌సి నాగేందర్ రావు, ఈ.ఈ వెంకటేశ్, ఇరిగేషన్ ఎస్.ఈ విజయ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ ప్రేమలత, మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి, డిడబ్ల్యుఓ ప్రేమలత, జడ్పీటీసీలు సకినాల భవాని, గై రుద్రమ దేవి, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, మంజుల, ఎంపీడీఓలు ఇక్బాల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

---

## నాణ్యమైన విద్యను అందించడమే

# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**మహబూబాబాద్, జూన్5, ప్రభాతవార్త**





వనరులను సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విజయం సాదించిందని, నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కోర్టు ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అనంతరం భారీ ర్యాలీతో ఆటపాటల నడుమ బాలాజీ గార్డెన్ వరకు చేరుకొని అక్కడ విద్యుత్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నియోజకవర్గస్థాయి విద్యుత్ దినోత్సవాన్ని నిర్వహించడం విద్యుత్‌శాక ప్రగతిని తెలియజేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9వసంతాలలో అన్ని రంగాలలో అద్వితీయమైన ప్రగతి సాధించి బంగారు తెలంగాణగా చాటుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాకముందు నాణ్యమైన విద్యుత్ అందించకపోవడంతో జీవనయానంలో పశువులే కాకుండా మనుషులు సైతం ప్రాణాలు కోల్పోయారన్నారు. విద్యుత్‌శాఖ పనితీరు మెరుగుపర్చుకున్నదని ప్రణాళికబద్ధంగా కృషిచేస్తూ నాణ్యమైన విద్యుత్‌ను 24గంటలు అందించేలా అద్భుతమైన ప్రగతిలో కొనసాగుతుందన్నారు. నేడుకూడా మనుషుల ప్రాణాలను విద్యుత్ ప్రమాదంతోనే కోల్పోతుందని కేవలం మన నిర్లక్ష్యం మాత్రమేనని విద్యుత్ రంగం కాదన్నారు. అడవులలో వన్యమృగాల వేటకు విద్యుత్ వినియోగించడం, చేపలు పట్టుటకు విద్యుత్ వినియోగించడం ప్రాణాలతో చెలగాటాలు ఆడుతూ అవగాహన లేకుండా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అనంతరం విద్యుత్‌శాఖ ప్రదర్శించిన ఎగ్జిబిషన్ వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా నిలిలిందన్నారు. ఈ కార్యక్రమంలోఆర్డివో కొమురయ్య, మున్సిపల్‌చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, నోడల్ అధికారి సూర్యనారాయణ, ఎంపిపి మాధవి, వైస్‌చైర్మన్ ఫరీద్, విద్యుత్‌శాఖ అధికారి నరేష్, డిఈ సునితదేవి, కౌన్సిలర్ ఎడ్ల వేణు, వార్డు కౌన్సిలర్లు, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా చెరువుపండుగను నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తేదీన ఊరూరా చెరువుల పండుగ దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఘనంగా పండుగ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు జరుగుతున్న కార్యక్రమాల గురించి రోజువారి డాక్యుమెంటరీ సిద్దం చేయాలని సూచించారు. రేపు జరగబోయే పారిశ్రామిక దినోత్సవం సందర్భంగా ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో చెరువుల వద్ద ఉన్న దేవాలయాలకు (కట్టమైసమ్మ) ప్రత్యేక పూజలు నిర్వహించాలని చెరువుల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భోజనం చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ కెడ్లుసన ఏర్పాటు చేసి చెరువుల వద్ద గజ ఈతగాళ్లను ఉంచాలని సూచించారు. అనంతరం ఈనెల ఎనిమిదవ తేదీన మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఫిష్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో 22వ తేదీ వరకు నిర్వహించబోయే ప్రతీ కార్యక్రమంలో అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని కార్యక్రమాల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్ సింగ్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్స్ లేకుండా రోజువారి కార్యక్రమాలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.వినోద్‌కుమార్, ముఖ్యప్రణాళిక అధికారి ఇస్మాయిల్, ఆర్డీవో కృష్ణవేణి, డీపీవో రంగాచారి, ఇరిగేషన్ ఇంజనీర్ సుధీర్, మత్స్యశాఖ జిల్లా అధికారి నాగులు, అన్నిశాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


---

## మంత్రి కేటీఆర్ పర్యటన ప్రాంతాలను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, జడ్పీచైర్మన్

**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :**

ఈ నెల 7వ తేదీన మున్సిపాలిటీ శాఖ మంత్రి కేటిఆర్ పర్యటిస్తున్న నేపథ్యంలో ప్రఖ్యాత రామప్ప దేవాలయంలో ఏర్పాట్లు వేదిక పరిశీలన కోసం జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణఆదిత్య, ఎస్పీ గౌస్‌ఆలంలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్, కలెక్టర్, ఎస్పీ, దేవాలయ ప్రాంగణం చెరువు కట్టతూములు, హెలిప్యాడ్, తదితర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వారి వెంట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్, ఇరిగేషన్ సీఈ విజయభాస్కర్‌రావు, ఇరిగేషన్ ఈఈ జగదీష్, తహసిల్దార్ మంజుల, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, సంబందిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



---

# ఆదరణలేని చలివేంద్రం

## పట్టించుకోకుండా గాలికొదిలేసిన వైనం



**నెల్లికుదురు, జూన్ 6, ప్రభాతవార్త**

ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటీవల ఎంతో అర్భాటంగా ఎమ్మెల్యే తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు పేరుమీద భస్టాండ్ సెంటర్లోని చింతచెట్టు క్రింద చలివేంద్రంను ఏర్పాటు చేసి,పలువురు మండల స్థాయి నాయకులతో ప్రారంభించిన చలివేంద్రం తొలుత కొన్ని రోజులు కుండల్లో మంచినీటిని ఏరోజుకారోజు పోస్తు భస్టాండ్ బాటసారులు,దూపగొన్న పలువురికి మంచినీటి అందించిన చలివేంద్రం కొద్దిరోజుల్లోనే రానురాను క్షీనదశకు చేరుకోవడంతోపాటు, చలివేంద్రానికి వేసిన ప్లెక్సిగుడారం లేకుండా పోయి, కుండలు మాత్రమే మిగిలాయి. అ మంచినీటికుండలు కూడ పరిశుభ్రంగా లేకపోవడంతో నీటిని తాగడానికి ప్రజలు చీదరించుకుంటున్నారు. ఇంతమాత్రానికి ఎందుకు చలివేంద్రం ప్రారంబించాలని, ఎందుకు గాలికొదిలేయాలని అదికూడ ఎమ్మెల్సీ పేరుతో వెలుగు వెలిగిన చలివేంద్రాన్ని పట్టించుకునే వారు లేకపోవడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.

---

# యుపిఏ ముందు చూపువల్లనే

# 24గంటల కరెంటు : బెల్లయ్యనాయక్



**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో 24గంటల కరెంట్ కొనసాగటానికి నాటి యుపిఏ ప్రభుత్వముందు చూపు వల్లనే సాధ్యమైందని అదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్ అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలైన హిమాచల్‌ప్రదేశ్, జమ్మకాశ్మీర్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో నిరంతరం నీరు ఉండటం వల్ల కరెంట్ ఉత్పతి నిరంతం కొనసాగటంతో అ ప్రాంతాల నుండి కరెంట్‌ను సౌత్ నార్తకు కరెంట్ ఇవ్వడం జరిగిందని ఇది మన్మోహన్ సింగ్ ముందుచూపువల్లనే సాద్యమైందని అదేవిదంగా తెలంగాణలో కూడా రెండు చోట్ల విద్యుత్ ప్రాజెక్టులు యుపిఏ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభమై 2015లో పూర్తికావడంవల్ల 36వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పతి పెరగటంతో 2015 నుంచి కరెంట్ ఇబ్బందులు లేకుండా పోయినవని అన్నారు.విభజన సమయంలో జనాభా ప్రాతిపదికన విద్యుత్‌ను కెటాయించాల్సి ఉండగా యుపిఏ చొరవతో వాడకంను ప్రతిపాదికగా తీసుకుని 42శాతం జనాభాకు 58శాతం విద్యుత్‌ను కెటాయించండవల్ల కూడా కరెంట్ ఇబ్బంది లేకుండా ఉంది 2014సంవత్సరంలోనే కొంత ఇబ్బంది ఏర్పడిందని 2015నుండి అ ఇబ్బంది కూడా లేకుండా పోవడానికి ప్రదాన కారకుడు మన్మోహన్ సింగ్‌అని అన్నారు.సోమేశ్‌కుమార్‌ను పెట్టుకోవడం ప్రదా ఉద్దేశం తెలంగాణభూముల దొంగతనం చెయ్యడంలో సోమేశ్ సిద్ధహస్తుడు అందుకే ప్రత్యేకంగా నియమించుకుండుఅని అన్నారు.కెసిఅర్‌కు తెలంగాణ పై ప్రేమలేదని అందుకు నాడుపార్లమెంటులో తెలంగాణ బిల్లుపెట్టిన సమయంలో పార్లమెంటులో లేడని దీన్ని బట్టె కెసిఅర్ చిత్తశుద్దిని అర్ధంచేసుకోచ్చునని అన్నారు.దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలు పక్కదారి పట్టించడానికే నని కాని తెలంగాణ ప్రజలు తెలివైన వారని అన్ని గమనించి సమయం వచ్చినప్పుడు వారి సత్తాను చాటుతారని స్పష్టం చేశారు.ఈ విలేకరుల మాజీ జడ్‌పిటిసి జిన్నారెడ్డి వెంటేశ్వర్లు ఓబిసి జిల్లాఅద్యక్షుడు మేకవీరన్న, ఎస్టీసెల్ రాష్ట్రకార్యదర్శి వెంకట్‌నాయక్ ,ఎస్సీ సెల్ కోర్డినేటర్ తిప్పర్తి శ్రీదర్,నాయకులు శంకర్ ,విష్ణు, వీరభద్రం, యుగేందర్‌రెడ్డి, పుణ్యపుర్తి అయిలయ్య,కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం

## రాష్ట్రం విద్యుత్ సరఫరాలో దేశానికే ఆదర్శం

## అన్ని వర్గాలకు అండగా కేసిఆర్ ప్రభుత్వం

## తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు నిర్వహిస్తున్న విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం ఆకుతోట కన్వేన్షన్ హాల్‌లో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథులుగా డిప్యూటి మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, అడీషనల్ కలెక్టర్ వాస్తవ్, ఆర్డీవో మహేందర్, ఎస్ఈ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, విద్యుత్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణకు ముందు కరెంట్ పరిస్థితి ఎలా ఉంది. తెలంగాణ వచ్చిన తరువాత ఎకలా ఉంది అనేది మనం కాలాన్ని వేసుకోవాలి. త్యాగాల పునాదుల మీద 12 వందల మంది విద్యార్థి యువత అమరులు అయ్యారని కేసిఆర్ చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ సాధించారన్నారు. 29 క్రాఫ్ట్స్‌లో రాష్ట్రాన్ని ముందు నిలిపిన ఘనుడు కేసిఆర్ అని తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల కరెంట్ అందిస్తున్నామని గత పాలకులు 6 నుండి 8గంటల కరెంట్ ఇచ్చే వారు ఆ కరెంట్ కూడా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి తెలంగాణ రాకముందు ఇండస్ట్రీస్‌కు పవర్ హాలిడేస్ ఇచ్చే వారని ప్రజలకు విద్యుత్ ఎలా అందించాలనే ఆలోచనతో కేసిఆర్ అహర్నిషలు శ్రమించి నేడు 24గంటల కరెంట్ అదిస్తూ దేశంలోనే అగ్రభాగాన నిలుపుతున్నారన్నారు. అన్ని వర్గాలను కాపాడుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకొని ఉందని విద్యుత్ ఉద్యోగులు కాంట్రాక్టు బేసిక్ నుండి రెగ్యూలర్ చేసి విద్యుత్ ఉద్యోగులకు జీతాలు పెంచిన ఘనత కేసిఆర్‌దేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్ల కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, జిల్కాల విద్యుత్ అధికారులు, విదుప్యత్ సబ్సిడీ పొందిన రజకులు, నాయిబ్రాహ్మణులు, ఎస్సీ, ఎస్టీలు, చైర్మన్, వివిధ సంఘాల నాయకులు, డివిజన్ల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.




# ఫ్రీ సమ్మర్ ముగింపులో ఎమ్మెల్యే అరూరి

హసన్‌పర్తి ప్రభాతవార్త జూన్ 5:

గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడుకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు స్పోర్ట్స్ చాలా అవసరమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. మండల ప్రాథమిక పాఠశాల అవరణలో 35 రోజుల పాటు జరిగిన ఫ్రీ సమ్మర్ ముగింపులో బాక్సింగ్ కొచింగ్‌కు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిని నైపుణ్యాన్ని వెలికితీయాలానే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు పెద్దమ్మ నర్సింహరాములు, స్వామి చరణ్, పార్థసారథి, కోచ్ నరేంద్రదేవ్, బిఆరెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, ఎంపిపి కేతపాక సునీత రాజు, జడ్పీటీసీ రేనుకుంట్ల సునీత ప్రసాద్, ఆత్మ హన్మకొండ జిల్లా చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, వైస్ ఎంపిపి బండా రత్నాకర్ రెడ్డి, చకిలం రాజేశ్వర్ రెడ్డి, డి.ఆర్.ఎస్ నాయకులు పిట్టల కుమారస్వామి, యూత్ అద్యక్షులు వల్లాల శ్రీకాంత్, ఆరేపల్లి శ్రవణ్, పెద్దమ్మ రమేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ప్రొఫెసర్ రతన్ సింగ్ రాకూర్




వరంగల్ ప్రభాతవార్త జూన్ 5:

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏ.వి.వి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా బీట్ ది ప్లాస్టిక్ పొల్యూషన్ అంశంపై అవగాహన కార్యక్రమం నిరర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రాకూర్ రతన్ సింగ్ ఠాగూర్ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం, కలుషిత పర్యావరణంతో జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని లేనిచో రాబోయే తరాలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుదని అన్నారు. కళాశాల యాజమాన్య శాశ్వత సభ్యుడు చందా శ్రీకాంత్ మాట్లాడుతూ చెట్లను పెంచాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని లేకుంటే భావి తరాలకు కలుషిత వాతావరణం అందు తుందని తెలిపారు. ఎ.వి.వి విద్యాసంస్థలు విద్యా, వైద్యంతో పాటు పర్యావరణం పై ప్రజలకు వాలంటీర్లు అవగాహన కలిగించడంలో ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సివాల్ డాక్టర్ సంజీవరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భుజంగర్ రెడ్డి, పర్యావరణ ప్రేమికులు డాక్టర్ జగదీష్ ప్రసాద్, బండ కాళీ ప్రసాద్, సర్వేశం, ఉపాధ్యాయులు, ఉపాధ్యయనీలు వాలటీర్లు పాల్గొన్నారు.

# మన అగ్రిటెక్లో స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో విజయవంతం

## మన అగ్రిటెక్ ఎండి పాశికంటి రమేష్

## మన అగ్రిటెక్ సంస్థ సేవలు అభినందనీయమన్న ప్రజానప్రతినిధులు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో మన అగ్రిటెక్ సంస్థ ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకల్లో భాగంగా వ్యవసాయ మెగా ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహించి ఆధునిక పరికరాలను ప్రత్యేక రైతులతో ఇవ్వడం జరిగింది. ఇటీవల నిర్వహించిన స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, జడ్పీచైర్పర్సన్, ఎమ్మెల్యేలు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామి ఎక్స్పోను సందర్శించి రైతులకు మేలు జరిగే విధంగా ఆధునిక యంత్రాలను రాష్ట్రం నలు మూలల నుంచి విచ్చేస్తున్న రైతులకు పరిచయం చేసి వారికి ప్రత్యేక రాయితీల్లో వ్యవసాయ యంత్ర పరికరాలు అందివ్వడంతో పాటు ఇంత గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు గాను సంస్థ ఎండి రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎండి పాశికంటి రమేష్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ రైతును రాజును చేయాలన్న సంకల్పాన్ని ఆదర్శంగా తీసుకొని మన అగ్రిటెక్ సంస్థ ద్వారా గత కొన్ని సంవత్సరాల ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా రైతన్నలకు నిస్వార్థమైన సేవలనందిస్తూ రైతులకు ఆధునిక యంత్ర పరికరాలతో అధిక దిగుబడులు, నూతన మెలుకువలతో కూడిన వ్యవసాయంపై అవగాహన కల్పించడంతో పాటు 365 రోజులు రైతులకు సేవలందించడమే లక్ష్యంగా మన అగ్రిటెక్ సంస్థ పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం రైతు దినోత్సవం రోజున రైతులను ఉత్సాహ పరిచేందుకు గాను లక్కీ డ్రా నిర్వహించి పది లక్కీ డ్రా కూపన్ల ద్వారా గెలుపొందిన విజేతలకు వెంటనే విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడంతో పాటు వారిని ఘనంగా సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా నూతన టెక్నాలజీ, మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ విధానాలకు అనుగుణంగా సైన్స్ అండ్ టెక్నాలజీని ఉపయోగించుకొని తక్కువ శ్రమతో ఎక్కువ పనిచేస్తూ మంచి ఆదాయ వనరులు పెంచుకునే అవకాశం ఉందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అనేక సంక్షేమ పథకాలు, రాయితీలు కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని రైతు సోదరులలో అవగాహన రావడం కోసం స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్పో కార్యక్రమం నిర్వహించినట్లు మన అగ్రిటెక్ ఎండి.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ వ్యవసాయ పరికరాల ఉత్పత్తుల ప్రతినిధులు, మన అగ్రిటెక్ సంస్థ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.






# ఖిలవరంగల్ కోటలో బస్తీ నిద్ర

## సమస్యల వలయంలో ఖిలవరంగల్ కోట

## పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలకు కరువైన కనీస సౌకర్యాలు

## వరంగల్ తూర్పు బిజెపి కంటేస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రభాతవార్త జూన్ 5:

సామంత రాజులకు కేంద్రంగా రాజ్య పరిపాలన కొనసాగిన ఖిలవరంగల్ కోట ప్రస్తుత పాలకుల నిర్ల క్ష్యంతో సమస్యల వలయంలో చిక్కుకుందని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ అన్నారు. ఆరో రోజు బస్తీ నిద్రలో భాగంగా ఆదివారం ఖిలా వరంగల్ ప్రాంతంలోని మధ్యకోటలో 38వ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎల్లబోయిన చంద్రమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బూతు అధ్యక్షులు ముఖ్య కార్యకర్తల ఇండ్లలోకి వెళ్లి వారి కుటుంబాలను కలిసి ప్రజాలు ఎదురుకుంటున్న స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు, డివిజన్లోని బూత్ నాయకుల పటిష్టత స్థానిక సమస్యల పరిష్కారం కొరకు చేపడుతున్న బస్తీ నిద్రతో ప్రజల్లో మంచి స్పందన వస్తుందని అన్నారు. సమయానికి రాని నీటి సమస్య, ఇష్టానుసారం వస్తున్న విద్యుత్ ఎప్పుడో కాని తొలగించని డ్రైనేజీతో దోమల విహారం ఉందని అన్నారు. ఒకప్పుడు ఆర్టీసీ బస్సు గ్రంథాలయం ఇలా చెప్పుకుంటూ పోతే కోట సమస్యలకు కేంద్రంగా మారిందని అన్నారు. నాలుగు బాటల కాడికొచ్చి మెరుగులు అద్దె నాయకులు తప్ప ఇప్పటివరకు చారిత్రక నగరమైన ఓరుగల్లు కోటకు చేసిన అభివృద్ధి ఏం లేదని అన్నారు. బిజెపి తోనేకోట వాసులకు ఎల్లవేళలా అండ దండలు అభివృద్ధి సాధ్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో కోటపై కాషాయం జెండా రేపరెప లాడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పుప్పాల అశోక్, అప్పాల నగేష్, పెసరు మహేందర్, పుప్పాల ప్రవీణ్, ఆడెపు పూర్ణచందర్, కత్తెరసాల సాయి, కంద్రాతి శ్రీను, ఇనుముల రాజు, ఆకుతోట కిరణ్, గోరె కోటి తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌కు బయలు దేరిన పంచాయితి కార్మికులు

## ఉద్యోగ భద్రత సమస్యలు పరిష్కారం కోసం డిమాండ్

ఎల్కతుర్తి ప్రభాతవార్త జూన్ 5:

మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మణ్, మండల అధ్యక్షులు కుడితాడి రవిందర్ డిమాండ్ చేశారు. సోమవారం వారి ఆధ్వంలో సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ కు బయలు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నామని ఎంపీ డబ్ల్యూ జీవోను ఎత్తివేసి కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించి జీతాలు ట్రెజరర్ నుండి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుమార్, స్వామి మొగిలి, కృష్ణాకర్ కుమారస్వామి పాషా ఉన్నారు.



# దేవాలయ స్థలం వివాదంపై ఏసీపీ విచారణ

**రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన గల సర్వే నంబర్ 316లో గతంలో లింగాల వెంకట రంగారెడ్డి రేణుక ఎల్లమ్మ గుడికి అప్పటి గ్రామ సర్పంచ్ డుకిరె శంకర్రావు హయాంలో గుడికి వారు దానం ఇవ్వడం జరిగింది. ఐతే కొంతమంది రాజకీయ నేతలు కలిసి దేవాలయ భూమిపై కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పలు పత్రికల్లో కథనాలు రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్, జనగామ రూరల్ సీఐ సంతోష్‌తో కలిసి సోమవారం మండలకేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయ స్థలం వద్దకు చేరుకుని గ్రామస్తుల సమక్షంలో ఆయన విచారణ చేపట్టారు. భూమి కొనుగోలు చేశారని చెబుతున్న లింగాల జోగారెడ్డిని పిలిపించి తనకు దేవాలయ భూమి ఏవిధంగా రిజిష్టర్ అయ్యింది అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ భూమిని ఎవరి వద్ద కొనుగోలు చేశారో దానికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు ఉన్నాయా అని ఏసీపీ జోగారెడ్డిని ప్రశ్నించగా అతని వద్ద ఎలాంటి సమాధానం లేకపోవడంతో గుడి స్థలం వద్ద పోసిన రాళ్లను, కంకరను వెంటనే తీసివేయాలని ఆయనను ఏసీపీ ఆదేశించారు. ఒకవేళ తన వద్ద లింక్ డాక్యుమెంట్ గనుక ఉంటే కోర్టులో లీగల్‌గా చూసుకోవాలని ఏసీపీ తెలిపారు. అంతేగాని గుడిస్థలం వద్దకు వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా గ్రామస్తులను, చిరు వ్యాపారులను భూమికి సంబంధించిన పూర్తివివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి విచారణ నివేదికపై అధికారులకు అందించి మిగతా వివరాలు వెల్లడిస్తామని ఏసీపీ తెలిపారు. ఈ విచారణలో ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవాలయ కమిటీ



అధ్యక్షుడు పోరెడ్డి రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ యాదరాములు, సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు కావటి యాదగిరి, బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు కల్వగూరి ప్రభాకర్, బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సాయిరెడ్డి, విజయ్ భాస్కర్‌రెడ్డి, మార్కాల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, సీపీఎం పార్టీ సీనియర్‌నాయకుడు కడారి ఆంజనేయులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై అవగాహన

**ఎడ్యుకేషన్, జూన్ 4 ప్రభాతవార్త :**
సుబేదారి మహిళా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాసరచన పోటీలను నిర్వహించారని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బిఎస్‌ఎస్ సౌజన్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని యువత పర్యావరణ పరిరక్షణపై ఇతరులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం




ఆఫీసర్ డాక్టర్ కవిత మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యం కోసం ప్రతీ ఒక్కరూ స్పృహతో వ్యవహరించాలని అందుకు ప్లాస్టిక్ వాడకం నిషేధించి ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని, గాలి నీరు విషపూరితం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఫ్యాక్టరీలు, గృహోపకరణాల నుంచి వెలువడే విషయ వాయువులు, రసాయనాల నుంచి ప్రకృతిని రక్షించాలని తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో కళాశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ రవీందర్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ విజయ, రాజేందర్, అన్నపూర్ణ, ప్రీతి, జ్యోత్స్న, బోధనేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### -అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్



**జనగామ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త :**
పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణం సందర్భంగా ఆయన పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రస్తుతం కాలుష్యం పెరిగిపోతున్నందున పర్యావరణాన్ని పెంపొందించేందుకు అందరు కృషి చేయాలని సూచించారు. పట్టణాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమున, కమిషనర్ జె.రజిత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేరుసంఘం మండల అధ్యక్షునిగా కీర్తిభాస్కర్

**చిల్పూర్, జూన్ 4 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం మెర్గ సంఘం ఎన్నికల ప్రతినిధులు రాపర్తి సుధాకర్, రాపర్తి ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన చిల్పూర్ మండల మేరుసంఘం కమిటీని ఏర్పాటు చేయగా చిల్పూర్ మండల మేరుసంఘం అధ్యక్షునిగా కీర్తి భాస్కర్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా పొడిశెట్టి లక్ష్మీనారాయణ, కీర్తి భిక్షపతి, సోమరవి, కీర్తి నవీన్, రాయబారపు కుమార్, ప్రధాన కార్యదర్శిగా కీర్తి శ్రీధర్, కోశాధికారిగా కీర్తినారాయణ, కార్యవర్గ సభ్యులుగా కీర్తి సత్యనారాయణ, కీర్తి ప్రభాకర్, కీర్తి భరత్, కీర్తి యాకయ్య, కొట్టూరు రాజు, రామగిరి మల్లేశ్, రాయబారపు రాజేష్, కీర్తి అవినాష్, రామగిరి వెంకట్‌రామ్ నర్సయ్య, రామగిరి కిరణ్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మేరు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని కులాల మాదిరిగానే దర్జి కులస్తులకు 50ఏళ్ల పైబడిన వారికి పెన్షన్‌తోపాటు ఇంటికి లక్షరూపాయలు, ఇంటికి జుకి కుట్టుమిషన్ అందించాలని కోరారు. కార్యక్రమంలో మేరు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**జనగామ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన విద్య లభిస్తుందని సంజయ్ నగర్‌లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతకుంట్ల శ్రీను అన్నారు. సోమవారం పట్టణంలోని సంజయ్‌నగర్‌లోని మండలపరిషత్‌ప్రాథమిక పాఠశాలకు సంబంధించి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో అడ్మిషన్లకోసం ఉపాధ్యా యులు ఇంటింటిని సందర్శించిన విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్‌బుక్స్, ఒత్తిడిలేని విద్య అందిస్తామని తెలియచేశారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లుతున్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా వారు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ బడిబాట కార్యక్రమం ఈనెల 9వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మల్గా శ్రీశైలం, ఉపాధ్యాయులు ఎం.హిమబిందు, జి.కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్స్ అనంతలక్ష్మి, వేముల శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణమే ప్రకృతికి మెట్లు

**జనగామ, జూన్ 4 ప్రభాతవార్త :**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ఆవరణలో జనగామ జిల్లా కోర్టు జడ్జి రవీందర్ శర్మ, సబ్‌కోర్ట్ కమ్ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ సెక్రటరీ సి.విక్రమ్, ప్రథమ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.నర్మద, జనగామ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూరెళ్ల శ్రీనివాస్, సీనియర్ న్యాయ వాదులతోపాటు చీఫ్ లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇట్టబోయిన జ్యోత్స్న, రాగళ్ల శ్రీహరి, పార లీగల్ వాలంటీర్స్, జిల్లాన్యాయ సేవా అధికార సంస్థ సిబ్బందితో కలిసి కోర్టు ఆవరణలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ తీసి మొక్కలు నాటారు. పర్యావరణాన్ని గురించి అందరికి అవగాహన కల్పించారు.




## నాణ్యమైన విద్యుత్ అందించడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమైంది



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అధ్యక్షతన అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ఉషోదయ గార్డెన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా విద్యుత్ వినియోగంపై సంస్కరణలు చేసి పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడం కేవలం సీఎం కేసీఆర్‌కే సాధ్యమైందని అన్నారు. అంతకుముందుగా జాతీయ జెండాను ఎగురవేసి విద్యుత్ వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, రైతుబంధు అధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ సంబంధిత శాఖల సిబ్బంది విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంద అపూర్వకు సన్మానం



**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 4 ప్రభాతవార్త :**
యుపీఎస్‌సీ సివిల్ సర్వీస్ ఫలితాలలో 646ర్యాంకు సాధించిన మంద అపూర్వకు తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఫోరం జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరస్వామి అధ్యక్షతన సుబేదారిలోని ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాతవాహన యూనివర్శిటీ మాజీ ఉపకులపతి మహ్మద్ ఇక్బాల్ అలీ, కేయూ ప్రొఫెసర్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆచార ఇగ్బాల్ అలీ మాట్లాడుతూ తండ్రి అర్థశాస్త్ర ఆచార్యుడిగా పనిచేస్తూ మంద అపూర్వకు తోడ్పాటు అందియడం అభినందనీయమని వారు తెలిపారు. ఆచార్య కూరపాటి వెంకట్‌నారాయణ మాట్లాడుతూ మంద అపూర్వ సర్వీస్ అభ్యర్థులకు బోధిస్తూ తాను కూడా ప్రీపేర్ అవుతూ ఉద్యోగం సాధించడం గౌరవంగా ఉందని తెలిపారు. ఈసందర్భంగా మంద అపూర్వ స్పందిస్తూ తాను ఈ విజయం సాధించడానికి నా తండ్రి ఆచార్య మంద అశోక్‌కుమార్ ప్రోత్సహం తల్లి రజనిదేవి టీచర్ సహకారం అన్నయ్యల స్ఫూర్తి అని అన్నారు. పాఠశాల విద్య చదువుకునే క్రమంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన శ్రీధర్ నా స్కూల్ పర్యటన సందర్భంగా ఒక కలెక్టర్‌కు గౌరవాన్ని ఇవ్వడాన్ని చూసి సేవ చేయాలనే కోరిక కలెక్టర్ కావాలనే భావన ఆ రోజులలోనే కలిగిందని చెప్పారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్శిటీ సివిల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేస్తున్నారు. సివిల్ సర్వీస్ అభ్యర్థులకు జాగ్రఫీ సబ్జెక్టు బోధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లూరి మధు అడ్వకేట్, డాక్టర్ కందగట్ల సుధాకర్, విష్ణు అడ్వకేట్, ఉస్మానియా యూనివర్శిటీ అధ్యాపకులు డాక్టర్ ఓంకార్, కేయూ అధ్యాపకులు డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధ ఉత్పత్తుల వ్యాపార ప్రయోజనాల కోసమే ఉక్రెయిన్, రష్యా యుద్ధం

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

ఆయుధ ఉత్పత్తుల వ్యాపార ప్రయోజనాల కోసమే ఉక్రేయిన్, రష్యా యుద్ధమని, సామ్రాజ్యవాదం ఉన్నంతకాలం ప్రపంచంలో అశాంతి అలజడులు ఉంటాయని యంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. సోమవారం యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జూన్ 4, 5, 6వ తేదిలలో వరంగల్ జిల్లా నర్సంపేట(అర్షనపల్లి, రాజేశ్వరరావునగర్) వాసవి కళ్యాణమండం (పనికెల లింగయ్య హాల్‌లో) జరుగుతున్న సందర్భంగా రెండవ రోజు రాష్ట్ర ప్లీనరి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికా నాయకత్వంలోని నాటో కూటమి ఆయుధ ఉత్పత్తుల అమ్మకాలను చేస్తూ వనరుల సమీకరణకు చేసిన కుట్రలో భాగంగా ఉక్రేయిన్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని రష్యాపై కుయుక్తులు చేస్తూ దిగిన యుద్ధపు చర్యల వలన ప్రపంచ ప్రజలు అనేక నష్టాలు చవి




చూశామన్నారు. శ్రీలంకా, పాకిస్థాన్‌లో ఇంకా అనేక దేశాలలో ఆర్థిక నష్టం పెద్ద ఎత్తున జరిగి సంక్షోభం కొట్టుమిట్లాడుతుందన్నారు. దేశంలో బిజెపి పాలన విధానాల పరిపాలనలో అనేక వైఫల్యాలు కొట్టి వచ్చినట్లు కనబడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో సమ్మెలు, పోరాటాలు, కార్మిక రంగంలో సమ్మెలు, పోరాటాలు, విద్యార్థి, యువజన, మహిళా అనేక రంగాలలో భద్రత కరువైందని చివరికి సైనిక రంగంలో సేన్యం నియామకంలో కూడా ప్రైవేటు విధానం, కాంట్రాక్టు విధానం ప్రవేశపెట్టింది. పార్లమెంట్ నూతన భవన ప్రారంభంలో రాష్ట్రపతికి ఆహ్వానం పంపకుండా మోదినే ప్రజాస్వామ్య పార్లమెంట్ కించపరిచే విధంగా, దిగజార్చే విధంగా మనువాద అశాస్త్రీయ, పద్ధతులు అవలంభించే విధానాల వలన భారత రాజ్యాంగంను కూడా నిర్వీర్యం చేసే కుట్ర మోది పాలనలో జరుగుతుందని ఈ రకంగా దేశంలో రాజకీయ వైఫల్యాలను పూర్తి చేయుటకు ప్రత్యామ్నయ రాజకీయ వేదికలు లేకపోవడం వల్ల బిజెపి నాకు ఎదురు లేదని ప్రజలపై ప్రజా ఉద్యమంపై జరుగుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు, వామపక్ష బహుజన శక్తులు ఐక్యం కావాలని అందుకు ఎంసిపిఐయు, ఆర్ఎంపిఐ పార్టీలు కలిసి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ(సీసీసీ) గా ఏర్పడి బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణం చేపట్టాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో హెన్‌రెడ్డిహంసారెడ్డి, వనం సుధాకర్, కుసుంబ బాబురావు, వసుకుల సైదక్క, పార్టీ ఆంధ్రప్రదేష్ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, ఎస్‌కే నజీర్, వితుకారాం నాయక్, కన్నం వెంకన్న, కర్ర రాజిరెడ్డి, నీల రవీందర్, వంగాల రాగసుధ, జబ్బర్‌నాయక్, కర్రోళ్ల శ్రీనివాస్, మల్లేష్, నాగెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని చెన్నారావుపేట సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అన్నారు. సొసైటి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ సోమవారం సందర్శించారు. పనుల్లో కాంతాలు, ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. అలాగే రైతులతో మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామన్నారు. ప్రస్తుతం వాతావరణంలో ఎప్పుడు ఎలాంటి మార్పులు వస్తున్నాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. రైతులు సంయమనం పాటించాలన్నారు. తమవంతు బాధ్యతగా కొనుగోళ్లు జాప్యం లేకుండా చూస్తామన్నారు. ఇందుకు ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్దంగా ఉందన్నారు. కాస్త ఆలస్యం అయినప్పటికి కొనుగోళ్లు పూర్తి స్థాయిలో జరిగేలా చూస్తామన్నారు. వీరి వెంట సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నార

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### -ఫారెస్టు డివిజనల్ అధికారి ఎన్.జోగేందర్

గోవిందరావుపేట, ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాద్యత అని ములుగు జిల్లా ఫారెస్టు డివిజనల్ అఫీసర్ ఎన్.జోగేందర్ అన్నారు. సోమవారం మండలంలో పసరాలో రేంజ్ అధికారి మాధవిశీతల్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పసరా నుండి లక్నవరం చెరువు వరకు అటవీ వాఖ అధికారలు సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన స్లోగన్స్ ఇచ్చారు. అనంతరం లక్నవరం పర్యాటక కేంద్రంలో విస్తృతంగా పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఏరుతూ పర్యావరణంపై తమ బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఫారెస్టు డివిజనల్ అధికారి ఎన్.జోగేందర్ హాజరై మాట్లాడుతూ .. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. మనం పర్యావరణం పట్ల బాధ్యతతో వ్యవహరించినట్లయితే ముందు తరాల వారికి భవిష్యత్తు కష్టాలు తప్పవని హెచ్చరించారు. ముందు సమాజానికి మనం పర్యావరణం పట్ల బాధ్యతల నేరవేర్చినట్లయితే కొంతమేర కాపాడిన వాళ్ళం అవుతామని అన్నారు. ఇప్పటికైన ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ డీ.శోభన్, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్‌లు పీ.గౌతమి, ఎం.వేణుగోపాల్, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త

బడి ఈడు పిల్లలను బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో సోమవారం మైసంపల్లి, ముద్దునూరు, స్వామిరావుపల్లె, జాఫర్‌పల్లి గ్రామాల్లో బడిబాట కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం రవాణా సౌకర్యం ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఇడి టివీల ద్వారా విద్యార్థులకు భోదించడం జరుగుతుందన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా పాటుపడాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్, వెంకన్న, మహేష్, సంధ్యారాణి కాగా మండలంలోని తిమ్మంపేట నారాయణతండా గ్రామాల్లో ప్రభుత్వ పాటశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పెంచాల స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, రాజేష్, సౌజన్య, కల్పన, ప్రకాష్, అహ్మద్, ఐలయ్యలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డీ ఒకరు మృతి

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని ముత్తోజిపేట టోల్‌గేట్ వద్ద ఆగిఉన్న ట్రాక్టర్‌ను టీవలర్ డీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు పరిస్థితి విషమంగా ఉంది. నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామానికి చెందిన తోట కుమారస్వామి తన భార్య రమనీలతో నర్సంపేటకు వచ్చి మేడపెల్లి గ్రామానికి పోతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. కుమారస్వామి అక్కడికక్కడే మృతిచెందగా అతని భార్యను ఆసుపత్రికి తరళించారు. సంఘటన స్థలాన్ని స్థానిక సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐ సురేష్‌లు సందర్శించారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి వారి అభ్యున్నతికి పాటుపడాలని స్థానిక అంగన్‌వాడి టీచర్ నల్లా భారతి అన్నారు. సోమవారం ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్టు పరిధి, నర్సంపేట పట్టణంలోని నర్సంపేట అంగన్వాడీ కేంద్రంలో శాఖా పరంగా ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం అంగన్వాడీ- బడిబాట, కిశోర బాలికలకు చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా నడిపిస్తూ కిశోర బాలికల నుండి మొదట గర్భిణీ స్త్రీగా నమోదు చేసుకొని బిడ్డ పుట్టిన ఆరు సంవత్సరముల వరకు సేవలు అందిస్తున్నామని ఈ సేవలు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గౌసియ, ఆయా సునీత, తహరీం, చిందం శ్రావణి, రవ్వ శ్వేత, అలుసేరి అనుపమ, శంకేషి అనిత, ఏఎల్ఎంఎస్‌సీ సభ్యురాలు గడ్డం భవాని, ఆర్‌పి రజిత, మున్సిపల్ జవాన్, రమేష్, శైలజ, షబానా, బానోతు బేబి, రాణి, మౌనిక, ప్రమీల, హైమ, రున్నాల్, దివ్య, నాగజ్యోతి, తల్లులు కిషోరబాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణి

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో బాదిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం చెక్కుల పంపిణి చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 12మంది బాదితులు తమ యొక్క ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు గాను ఒక్కొక్కరి పేరా రూపాయలు రెండు లక్షల 80వేల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, నాయకులు బద్దునాయక్, శ్రీధర్‌రెడ్డి, కందకట్ల సాంబయ్య, లాలు తదితరులు ఉన్నారు.



## ముదిరాజ్ కులస్తుల ఐక్యతకు తమవంతు కృషి

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త

ముదిరాజ్ కులస్తుల ఐక్యతకు తమవంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తరతరాలుగా ముదిరాజ్‌లు కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. అలాంటి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామన్నారు. అలాగే అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి పాటుపడుతామన్నారు. వీరితో పాటే ముదిరాజ్‌లకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సహా పథకాలు, సహకారాన్ని అందేలా చూస్తామన్నారు. అలాగే ముదిరాజ్ ముద్దుబిడ్డ శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ప్రత్యేక చొరవతో సమస్యలను నివేదిస్తామన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.

## ఎంపీటీసీ మృతిపట్ల జడ్పీవైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి సంతాపం

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త ::

సోమవారం ఎండాయి ఎంపీటీసీ మల్లెల ధనలక్ష్మి కరెంటు షాక్‌తో మృతిచెందడం చాలా దురదృష్టకరమని ములుగు జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. వారి హఠాన్మరణం పార్టీకి తీరని లోటని, వారి మృతి పట్ల వారిక కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. వారిపవిత్ర ఆత్మక శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రారంభించారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మొక్కలు నాటిని సూపరింటెండెంట్ డా.జగదీశ్వర్

ములుగుటౌన్, ప్రభాతవార్త :

పర్యావరణ దినోత్సవం సందర్భంగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా.జగదీశ్వర్ హస్పిటల్ ఔషాధి ప్లాంట్‌లో మొక్కలు నాటారు. మొక్కలు నీడ ఇవ్వడమే కాకుండా మంచి ఆక్సిజన్ ఇస్తూ అందరికి ఉపయోగంగా ఉంటాయని, అలాగే వర్షాలు పడడానికి దోహదం చేయడమే కాకుండా పక్షులకు నీడను కొన్ని చిన్న చిన్న జీవులకు ఆశ్రయాన్ని ఇస్తాయని, కాలుష్యాన్ని నివారిస్తాయని, పర్యావరణ సమతూల్యాన్ని కాపాడుతాయని అన్నారు. ఈసందర్భంగా పుట్టిన రోజుకో ఏదైనా సందర్భంలో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్‌తో పటు వైద్యులు డా.రఘు, డా.ప్రవీన్, డా.సుజిత్, డా.వినయ్, నర్సులు సరోజినిదేవీ, హెడ్ నర్సులు రాధ, పద్మావతి, ఆఫీసను స్టాండ్, ఉదయ్‌రెడ్డి, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది ఏఎన్ఓలు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించాలి

*భూపాలపల్లి, జూన్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంఎల్ఎ టికెట్ బీసీలకే కేటాయించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల మహేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలతోనే అట్టడుగు వర్గాల అభివృద్ధి జరుగుతుందని, అగ్ర వర్ణాలకు టికెట్ ఇస్తే ఒంటెద్దు పోకడలతో ప్రజలను అణచివేస్తారని, వారి కులస్తుల అభివృద్ధికి మాత్రమే సహకరిస్తారని అన్నారు. గత పదేళ్ల కాలంలో భూపాలపల్లిని అభివృద్ధి చేశారనే విషయంను అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు టికెట్ ఇవ్వకపోతే తగిన గుణపాఠం చెబుతామని మహేందర్‌గౌడ్ హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలు ప్రతిభకు నిలయాలు

*భూపాలపల్లిరూరల్, జూన్05, ప్రభాతవార్త*



మన బస్తీ మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న క్రమంలో తమ పిల్లల బంగారు భవిష్యత్ కోసం అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్న జంగేడు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని స్థానిక కౌన్సిలర్ ధార పూలమ్మ అన్నారు. ప్రొఫేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు గడపగడపకు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ దొంగల అయిలయ్య, ఉపాధ్యాయులు షరీఫ్, రాంధన్, సుభాకర్‌రెడ్డి, రవిందర్, రాజేంద్రమ్మ, లింగయ్య, కుసుమ కృష్ణమోహన్, రమేష్, స్వామి, శోభారాణి, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## జంగేడులో నిఘా నేత్రాలను ప్రారంభించిన సీఐ

**భూపాలపల్లిరూరల్, జూన్05, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని జంగేడులో నిఘా నేత్రాలను సోమవారం సీఐ రాంనర్సింహారెడ్డి పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు. మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ ధార పూలమ్మపోచయ్య, జంగేడు వర్తక సంఘం ఆద్వర్యంలో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ రోజులలో నేరాలు పెరుగుతున్నందున వాటిని అరికట్టడం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని, ఈ విధానం ద్వారా నేరస్తులను గుర్తించటం సులభతరం అవుతుందని అన్నారు. గ్రామంలో దొంగతనాలు, యాక్సిడెంట్‌లు జరిగిన సమయంలో నిందితులను గుర్తించటం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావటం పట్ల గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ స్వప్నకుమారి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ మధుసూదన్, రాజు, శ్యామల, తిరుపతిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దొంగల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆద్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

### హాజరైన ఎంఎల్ఎ, సింగరేణి డైరెక్టర్

**భూపాలపల్లి, జూన్05, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర దవాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియా సింగరేణి యాజమాన్యం సోమవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఆద్వర్యంలో అత్యంత వైభవంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేడియంలో జాతీయ జండాను ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సింగరేణి సంస్థ సాధించిన ప్రగతి ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య పాలనలో కార్మికులను పట్టించుకున్న దాఖలాలు లేవని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సీఎం కేసిఆర్ 30 సర్క్యులర్‌లను జారీ చేయటం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ 5 కోట్ల 70 లక్షల 67 వేల మొక్కలను నాటడం జరిగిందని, సింగరేణిలో పలు ధపాలుగా 19,463 మందికి నూతనంగా ఉద్యోగ అవకాశం కల్పించటం జరిగిందన్నారు. ఇందులో 2014 నుండి 2023 వరకు డిపెండెంట్, కారుణ్య నియాకాల ద్వారా 15,256, ఎక్స్‌టర్నల్ నియామకాల ద్వారా 4,207 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాను కల్పించటం జరిగిందని వివరించారు. రానున్న నాలుగేళ్లలో నూతనంగా మరో 8 కొత్త గనులను చేపట్టడం జరుగుతుందని, తద్వార 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలను సిద్దం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు వెంకట్రామిరెడ్డి, ఎన్‌విరావు, రామలింగం, జోతి, సురేఖ, అజ్మీర తుకారం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, రత్నం సమ్మిరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, గడిపె చక్రపాణి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలో తెలంగాణ రన్ నిర్వహించటంతో పాటు జయశంకర్, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల సమర్పించి, తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఏరియాలో ఉత్తములుగా ఎంపికైన కార్మికులు, అధికారులను సింగరేణి యాజమాన్యం ఘనంగా సన్మానించింది.





## వడదెబ్బతో మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

*టేకుమట్ల, జూన్ 05, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామ శివారులో మతిస్థిమితం లేని వ్యక్తి వడదెబ్బ సోకి చనిపోయినట్లు స్థానికులు పోలీసులు తెలిపారు. పోలీసులు స్థానికులు తెలిపిన ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాసింపల్లి గ్రామానికి చెందిన దొంగల మొండయ్య(56) వడదెబ్బ సోకి మరణించాడని, ఇతను గత నెల 25వ తారీకు నాడు చిత్తూరు మండలం చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో తమ బంధు దశదినకర్మకు వెళ్లి తిరుగు ప్రయాణంలో కాశింపల్లికి చేరుకోలేదని చూసి ఏమి తమ బంధువులు చిట్యాల పోలీస్ స్టేషన్లో తప్పిపోయిన కేసు పెట్టారని రాఘవపూర్ గ్రామానికి చెందిన కూరాకుల రమేష్, సోమవారం ఉదయం తమ పొలం వద్ద ఉన్న గడ్డి కట్టలను తీసుకురానికి వెళ్ళగా శవం కనిపించడంతో ఫోటోలు తీసి రాఘవపూర్ గ్రామానికి చెందిన వాట్స్ అప్ గ్రూప్‌లో పెట్టారు. నాగపూర్ గ్రామానికి చెందిన ఒర్రె రాజు చూసి మృతుడు దొంగల మొండయ్యగా గుర్తించారు. వెంటనే మృతుడు కుమారుడు దొంగల కుమార్‌కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి దొంగల కుమార్ చేరుకోని తన తండ్రి గత సంవత్సరం నుండి మతి స్థిమితం లేకుండా తిరుగుతూ ఉండేవాడని, మతి స్థిమితం లేకుండా తిరుగుతున్న క్రమంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో వడ దెబ్బ సోకి చనిపోయాడని, మృతుడి కుమారుడు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకుమట్ల ఎస్సై చల్లా రాజు తెలిపారు.

## చెరువుల పండగ సన్నాహక సమావేశం

*పలిమెల, జూన్ 5, ప్రభాతవార్త*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న నిర్వహించబోయే చెరువుల పండుగ సన్నాహక సమావేశాన్ని మండల ప్రత్యేకాధికారి సుధీర్ కుమార్ సోమవారం నిర్వహించారు. సమావేశం అనంతరం ఆలం నాగయ్య చెరువు, పంకెన చెరువులను సందర్శించి ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, తహశీల్దార్ స్రవంతి, సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, బొచ్చు శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ సాయిరాం, ఐబి ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, ఏపిఓ సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

### -ప్రధానోపాధ్యాయులు సధాకర్

*టేకుమట్ల, జూన్ 05, ప్రభాతవార్త*



విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని తోడేటి సధాకర్ సోమవారం అన్నారు. బడాబాట కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సధాకర్, ఉపాధ్యాయ బృందం ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అనే నినాదం చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు తోడేటి సుధాకర్ మట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులను తల్లిదండ్రులను కలుసుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మంచి పౌష్టికాహారం ఉచిత దుస్తులు ఉచిత నోటు పుస్తకాలు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన పౌరులుగా తీర్చిదిద్దుటలో ఉపాధ్యాయులు తోడ్పడుతారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయ వృత్తిలో చక్కటి నైపుణ్యత సాధించిన వారై ఉంటారని, విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమై విద్యను బోధిస్తారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా, క్రీడలు మానసిక వికాసం కేవలం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే లభిస్తుందని పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తులంతా కృషి చేయాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోడేటి సధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై అవగాహన

*పలిమెల, జూన్ 5, ప్రభాతవార్త*

పలిమెల మండలకేంద్రంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుధీర్ కుమార్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, ఏపిఓ సునీత, మిషన్ భగీరథ ఏఈ సాయిరాం, ఐబి ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జూన్ మాసం వచ్చినా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం

**-ముంచుకొస్తున్న రుతుపవనాలు**
**-భయాందోళనలో రైతులు**

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి విక్రయాల కోసం తరలిస్తే తాలు, తేమ ఇతర కారణాలతో రోజులతరబడి అయినప్పటికీ కాంటాలు పెట్టక నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గత కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి మొలకలొచ్చిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడడమే కాకుండా విక్రయానికి తెచ్చిన ధాన్యం కొనుగోలు కాక, ఒక పక్క రతుపవనాలు ముంచుకొస్తున్న తరుణంలో



జూన్ మాసం వచ్చినప్పటికీ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నిలువ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా సోమవారం మండలంలోని పర్వతగిరి గ్రామంలో రైతులు సకాలంలో ధాన్యం కాంటాలు కాకపోవడం వలన ఆందోళనకు గురై ధాన్యం బస్తాలను రోడ్డుమీద వేసి సుమారు గంటల తరబడి ఆందోళన చెపట్టి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుగు కుమార్ మాట్లాడుతూ.. రైతు ఎంతోకష్టపడి పండించిన పంటను విక్రయాల కోసం కొనుగోలు కేంద్రానికి తీసుకోస్తే రెండు నెలలు అయినప్పటికీ కొనుగోలు చేయకపోవడం అధికారుల వైఫల్యమే అన్నారు. ఒక పక్క దశాబ్ధి ఉత్స వాల పేరుతో ప్రభుత్వం వందలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రచారాల ఆర్భాటాల కోసం చేస్తుందని రైతులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ప్రతి కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు పెట్టి మిల్లర్‌లకు తరలించాలని డిమాండ్ చేశారు.

# నీటిని వృధాచేయకండి

**-చెట్లను పెంచుదాం.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం**

*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

సమాజంలో ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అందుకే ప్రతి ఒక్కరు చెట్లను తొలగించకుండా మొక్కలను నాటి కాపాడుకోవాలని అదేవిధంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆ ప్రాంతమంతా ఎంతో బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. దానిలో భాగంగానే సోమవారం మండలంలోని జంగిలిగొండ, మల్యాల గ్రామశివారు సాదుతండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ పంజాల యాకసాయిలు, గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, ప్లాస్టిక్‌వాడకం నిషేదించి గుడ్డసంచులను వాడడం, నీటిని వృధాచేయ



కుండా కాపాడుకోవడం, చెట్లను రక్షించుకోవాలని, ఎల్ఈడి బల్బ్‌ల వాడకం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య వినోద, ఉపసర్పంచ్ గుగులోతు శాంతి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, నరేష్ అంగన్వాడీ టీచర్ సబిత, లలిత, రమ, పద్మ, అస్లీ, రాములు, ఠాకుర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కురవి బొడ్రాయి ప్రతిష్ట పూజలు ప్రారంభం

*కురవి, జూన్5, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో కురవి బొడ్రాయి పునప్రతిష్ట పూజా కార్యక్రమంతోపాటు విగ్రహాల శోభాయాత్రను సోమవారం వేద మంత్రోచ్చరణల నడుమ బుక్క వీరన్న దంపతుల ఆధ్వర్యంలో విగ్రహాల శోభాయాత్ర నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని పురవీదుల గుండా శోభా యాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు నీళ్ల ఆరబోసి శోభాయాత్రకు మంగళహారతులు అర్పించారు. ఉదయం నుండి రాత్రి వరకు యాత్ర కొనసాగింది.

**-ముత్యాలమ్మ ప్రతిష్టలో కుమ్మరులకు అవమానం..**

మండలకేంద్రంలో బొడ్రాయి పునప్రతిష్టా



పనలో భాగంగా ముత్యాలమ్మగుడి వద్ద విగ్రహ ప్రతిష్టాపన చేసే క్రమంలో పూజారులుగా నిర్వహించే కుమ్మరులకు అవమానం జరిగిందని గ్రామంలో కుమ్మరి కులస్థులను పిలువకుండా ఆలయ పనులు ఏలా చేస్తున్నారని గ్రామస్థులు నిర్వహకులను ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో ముత్యాలమ్మ ఆలయంలో విదులు నిర్వహించే కుమ్మరులకు ఆమడ కులస్థులకు సృష్టి ఉన్నందున వారిని పిలువలేదని నిర్వహకులు దాటవేసే ప్రయత్నం చేసినప్పటికీ గ్రామంలో ఇతర కుమ్మరి కులస్థులు లేరా అని వారు ప్రశ్నిస్తున్నారు. పూజాదిత్యాది కార్యాక్రమాలకు గ్రామపెద్దల సహకారాన్ని తీసుకొని బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలో పూజాదిక్యతలో రజకులను కూడా పిలువకుండా కొనసాగించడంతో రజక కులస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యతోనే గ్రామీణాభివృద్ధి

*మరిపెడ, జూన్5, ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమం సత్ఫలితాలనిస్తుందని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలపై ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని, విద్యతోనే గ్రామీణాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాద్యమవుతుందని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ బడిబాట మండల పరిశీలకులు మోత్కురి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం



మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం పాఠశాల ఉపాధ్యాయులతో కలసి సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు స్వయంగా బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఊరు- మనబడి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, పాఠ్యపుస్తకాలు, యూఫిఫాం విద్యార్థులకు సకాలంలో అందేలా చూడాలన్నారు. గ్రామ విద్య రిజిస్టర్‌ను పకడ్భందీగా నిర్వహించాలని ఉపాద్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల ఇంచార్జ్ నందిగామ జనార్దనచారి, ఉపాద్యాయులు నెహ్రూ, సారయ్య, హరి, సృజన, వీరన్న, ప్రభాకర్, బంగారి తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న జిఎస్ఆర్

*చిట్యాల, జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలోని పాశిగడ్డ తండా గ్రామంలో నిర్వహించబడుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకల్లో టిపిసిసీ సభ్యుడు, నియోజకరవ్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీష్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సత్యనారాయణ రావును నిర్వాహణ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లావుడ్య రవీందర్, సంతోష్, ఒడితల సర్పంచ్ సాంభలక్ష్మీ-భద్రయ్య, భగవాన్ గౌడ్, శ్రీకాంత్, రాజ్ కుమార్, సురేష్, ప్రభాకర్, తిరుపతి, రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గ్రామాలల్లో కొనసాగుతున్న బడిబాట

*మహబూబాబాద్ రూరల్, జూన్5, ప్రభాతవార్త*



నాణ్యమైన విద్యతోపాటు అన్నిరంగాల్లో పిల్లలు చైతన్యవంతులు కావాలంటే తల్లిదండ్రులు బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం అమనగల్, గుండాలగడ్డ, సుందర్‌తండాతోపాటు ఇతర ప్రాంతాలల్లో ఉపాద్యాయులతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే అనేక కార్యక్రమాలపై వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఉపాద్యాయులు, నాణ్యమైన విద్య ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అందుకు పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు దేశబోయిన వెంకన్న, తండా సదానందం, బాలాష్టి రమేష్, భూక్య బాలాజీ, కారుపోతుల యుగందర్, రామాచారి, ఎండి ఇస్మాన్, జి.అరుణ, హైమ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటాం

*మహబూబాబాద్ రూరల్, జూన్5, ప్రభాతవార్త*



గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన మండలంలోని జంగిలిగొండ గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు జలగం యాకమ్మ మృతిచెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఆదివాసి జాతీయ కాంగ్రెస్ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ సోమవారం మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు సభ్యురాలు యాకమ్మ అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరం అని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, మాజి జెడ్పిటిసి జిన్నారెడ్డి పద్మజవెంకటేశ్వర్లు, డాక్టర్ మురళీనాయక్, ప్రకాష్‌రెడ్డి, లక్ష్మయ్య, జెట్టి యాకన్న, పుణ్యపూర్తి ఐలయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## రైతుబంధుకు ధరఖాస్తు చేసుకోవాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్5, ప్రభాతవార్త*

డిసెంబర్ 2022 లోపు కొత్తగా భూమి పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు రానున్న వానాకాలం సీజన్‌లో రైతుబంధు పెట్టుబడి సాయం పొందేందుకు ఈ నెల 8వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ధరఖాస్తు ఫారంతోపాటు భూమి పట్టాపాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌జిరాక్స్, బ్యాంకు పట్టాపాస్‌బుక్ జిరాక్స్, సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారికి క్లాస్టర్ పరిధిలో రైతువేధిక వద్ద అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎమ్మెల్యేతోనే అభివృద్ధి సాధ్యం

*కురవి, జూన్5, ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ అన్నారు. సోమవారం మడలంలోని చీమలతండాలో ఎంపిపి నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కృషితోనే తండాలకు సీసీరోడ్లు, బిటి రోడ్లు మంజూరై ప్రజలకు సౌకర్యం కలుగుతుందన్నారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి కొరకు ఎమ్మెల్యే అనుక్షణం కష్టపడుతునారన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ భూక్య మంగిలాల్, యూత్‌రాష్ట్ర నాయకులు రవినాయక్, ఉపసర్పంచ్ వెంకన్న, గ్రామపార్టీ అధ్యక్షుడు రమేష్, రైతుసమితి కన్వీనర్ సింగ్యానాయక్, వార్డు మెంబర్లు చింగానాయక్, బిచ్చు, సీనియర్ నాయకులు రాధకృష్ణ, భూక్య శ్రీను, నాయకులు సుందర్, వీరన్న, ఎలుకచెట్టు గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్, భూక్యమల్సూర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# 24గంటల విద్యుత్‌లో కేసిఆర్ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

నర్సింహులపేట, జూన్ 5, ప్రభాతవార్త

24గంటల విద్యుత్‌ను ప్రజలకు అందించడంలో కేసిఆర్ ప్రభుత్వం యావత్తు భారత దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర పంక్షన్‌హాల్‌లో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ.....గతంలో విద్యుత్ కోతలతో అనేక ఇబ్బందులు పడేవారిమని, కానీ నేడు మఖ్యమంత్రి ముందుచూపుతో చేపట్టిన ప్రణాళికలతో రెప్పపాటు విద్యుత్ కోతలు లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న మహానీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఈ సంభందిత విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాడ్కో



చైర్మెన్ మచ్చ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గుడిపుడి నవీన్ కుమార్, మరిపెడ ఏఈ లోక్‌నాద్‌రెడ్డి,నెల్లికుదురు ఏడి పాపిరెడ్డి,కొరవి ఏడి రమేష్, వివిద మండలాల ఏఈలు పాండు, అజయ్,పావణి,నవ్య,శిరీష, పాష,సర్పంచ్ వేములు రజితరెడ్డి,సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు మేర్గు శంకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,వైస్ ఎంపిపి దేవేందర్‌నాయక్, జగదీశ్వర్ పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవంపై ర్యాలీ

ఇనుగుర్తి, జూన్ 6, ప్రభాతవార్త




మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని స్థానిక సర్పంచ్ గాయపు జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ తరిమేద్దాం అనే నినాదాలతో కూడిన ర్యాలీని గ్రామపంచాయతీ సిబ్బంది,అంగన్‌వాడీ టీచర్సు,గ్రామప్రజలతో నిర్వహించారు.

**బడిబాట కార్యక్రమం :** ప్రొఫేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో బాగంగా సోమవారం మండలంలోని చిన్ననాగారం గ్రామంలో పాఠశాల అద్యాపకులు,అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం రాగి రమేష్, ఉపాద్యాయులు నిర్మల, అజీమున్నీసా,స్వాతి,సిఆర్‌పి బైరు కవిత,అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీలత,కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణ పరిరక్షణ

తొర్రూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త



ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని ఆర్టిసీ డిపో మేనేజర్ పరిమళ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిపో ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేడు ప్రపంచమంతా ప్లాస్టిక్‌తో నిండుకొని ఉందని, దీని వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని అన్నారు. ప్లాస్టిక్‌ను నిషేదించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ బదులు గొనె సంచులు, గుడ్డలతో తయారుచేసిన సంచులను వినియోగించాలని చెప్పారు. ఎస్‌టిఐ రజిత, ఏఎంఎఫ్ సమద్, డిప్యూటి సూపరింటెండెంట్ తిరుమల్‌రావు, గ్యారెజ్‌స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎంపి వెంకటేష్ నేత

పలిమెల, జూన్ 5, ప్రభాతవార్త

పలిమెల మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నుండి పలువురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాలలో ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలకు హాజరై సీట్లు సంపాదించారు. కుమ్మరి నవీన్, దుర్గం శివ కుమార్, గోమాస సంజయ్ అనే విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సోమవారం మహదేవపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, యువజన నాయకులు జక్కు రాకేష్‌లు అభినందించారు. ఈసందర్భంగా ఎంపి వెంకటేష్ నేత మాట్లాడారు.

## ఉపాధితో కూడిన భద్రత ఇవ్వాలి

తొర్రూరు రూరల్, జూన్5, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 55లక్షల మంది కార్మికులు పలు రకాల హామాలీ రంగాలలో పనిచేస్తున్నారని వారందరికి ఉపాధితో కూడిన జీవిత భద్రత కల్పించాలని ఐఎఫ్‌టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లోని రామకృష్ణటాకిస్ అడ్డా ఎగుమతి హామాలీలు రెండు సంవత్సరాలకు గాను వివిధ రకాల పనులకు రేట్లు పెంచుకోవడం జరిగిందని తెలిపారు. సిమెంట్ బస్తాకు రూపాయి, క్వింటా ఐరెన్ ఎగుమతికి రూ.10, సిమెంటుసున్నం పుట్టి 25కేజిల బరువుకు రూ.5, 42-50కేజీల బరువున్న బస్తాకు రూ.3, ఐరన్ సిమెంట్ రేకు ఒకదానికి రూ.1, ఐరన్‌పైపుకు రూ.2, జాలిబిండకు రూ.1, ఐరన్‌తూకం రూ.5 ఇలా ప్రతిదానిపై 10శాతం ధరలను గత సంవత్సరం కంటే ఎక్కువ పెంచుకోవడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామాలీల సంక్షేమానికి ఉపాధి భద్రతతో కూడిన ఒక సమగ్ర చట్టాన్ని అసంఘటిత రంగాలకు తీసుకరావాలని రవి డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షుడు దామేర వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాయిలు, వెంకన్న, కొమరయ్య, సాయిలు, యాకయ్య, చంద్రయ్య, ప్రభాకర్, లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు. ధరల పెంపు చర్చల్లో ఐరన్‌వ్యాపార ప్రతినిధులు మోహన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జలేంద్రచారి, నవీన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

తొర్రూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, చదువు ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు అని అమ్మాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయుడు జెల్లా లక్ష్మినారాయణ అన్నారు. సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ విద్య అద్భుతంగా అందుతుందని, మన ఊరు-మనబడి కార్యక్రమంతో అన్ని వసతులతో పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల ఉజ్వల బంగారు భవిష్యత్తుతోపాటు జ్ఞానం, క్రమశిక్షణ అలవాటు పరుచుకుంటారని సూచించారు. ఏ విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా బడిలో ఉండేలా తలిదండ్రులు ప్రత్యేక చోరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత విద్య, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు అందించి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శేషవల్లి వీరన్న, శంకర్, రామస్వామి, మంజుల, రాజాబేగం, కళ్యాణి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఇనుగుర్తి, జూన్ 6, ప్రభాతవార్త



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలోని ఏడవ వార్డులో రూ.5లక్షలతో ఎంపిపి నిధుల నుండి చేపట్టిన సిసి రోడ్డు పనులను ఎంపిపి ఓలం చంద్రమోహాన్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న, సర్పంచ్ మామిడి శోభన్, ఎంపిటీసి మంజుల మంగ్యానాయక్, ఉప సర్పంచ్ మద్దికుంట్ల వెంకన్న, బొల్లు శ్రీనివాస్,మామిడి కిరణ్, మాలోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం,ఓటు అడిగే హాక్కు మాకే ఉంది

### ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, జూన్ 6, ప్రభాతవార్త




బీడు భూములను సాగు భూములగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని,అభివృద్ధి చేశాం,ఓటు అడిగే హాక్కు మాకే ఉందని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పిచ్చిరాం తండ, తిరుమతండ, నర్సింహులపేట, బొజ్జన్నపేట, బీమ్లాతండ, కౌంసల్యదేవిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం సాగుచేయాలంటే బారంగా మారిందని,నేడు కేసిఆర్ రైతులకు అమలు చేస్తున్న పలు సంక్షేమాలతో వ్యవసాయం పండుగగా మారిందన్నారు. సంక్షేమాలే కాకుండా రైతులకు రైతులకు రైతు బీమా రూ.5లక్షలు కల్పించి కేసిఆర్ రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు.రైతులు ఎల్లవేళల ప్రభుత్వానికి,కేసిఆర్‌కు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రజితరెడ్డి,పీర్నాక రజిత, ఏర్పుల రామతార,జిల్లా నాయకుల టేకుల యాదగిరిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, రైతు బంధు జిల్లా సభ్యులు సురేష్, సర్పంచ్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు మేర్గు శంకర్,రవి కుమార్ ఎంపిటీసి అనీల్, మండల మహిళా అధ్యక్షురాలు విజయ,సురేష్, వీరన్న,ఇస్సంపెల్లి వెంకన్న, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు,వేముల రాంరెడ్డి,వీరారెడ్డి, రంగన్న, వెంకన్న, గౌస్,నరహారి,మధు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన జయశంకర్ ఫౌండేషన్

కాటారం, జూన్ 5, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మేదరి కుటుంబానికి చెందిన మొలంగిరి మల్లక్క-కిష్టయ్య దంపతుల చిన్న కుమార్తె మొలంగిరి వనిత వివాహనికి ఆర్థిక లేమితో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. మొలంగిరి కిష్టయ్య కంటి చూపు కనబడడంతో ఇంటికే పరిమితమయ్యాడు. అలాగే తల్లి అయినా మల్లక్క అనారోగ్యం భారిన పడడంతో ఆర్థిక ఇబ్బందులతో ఆకుటుంబం తల్లడిల్లి పోయింది. అంతేగాకుండా వనిత కూలీ పని చేసి ఇంటిని పోషించేది. తన వివాహం రేపటి రోజున ఉండడంతో కంటతడి పెట్టుకొని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. దీంతో వెంటనే స్పందించిన ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి తక్షణ సాయంగా వివాహ ఖర్చుల నిమిత్తం రూ.10వేల నగదును అందజేశారు. అలాగే నిత్యావసర సరుకులను అందజేస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా ఇంచార్జ్ సాంబరాతి పోచన్న, సభ్యులు బొగ్గుల నాగరాజు, బల్ల సంపత్, చింతకింది రాజు, నిన్నెల మల్లిఖార్జున్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు గైని రమేష్, మేదరి సంఘం కాటారం మండల అధ్యక్షుడు పాల్గోన్నారు.

# బీరన్న గుడిలో విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**గొల్లగూడెంలో మూడురోజులు ఉత్సవాలు**

**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**

గూడూరు మండల కేంద్రంలోని గొల్లగూడెం ప్రాంతం మరోమారు ఆధ్యాత్మిక సందడికి వేదిక కానుంది. మూడు రోజుల పాటు ఊరంతా పండుగ వాతావరణం నెలకొననుంది. గొల్లగూడెంలో రెండేళ్ల క్రితం సర్వాంగ సుందరంగా నిర్మించిన బీరన్న దేవాలయంలో బీరన్న, అక్క మహంకాళి దేవతల విగ్రహాలను ప్రతిష్టించే కార్యక్రమానికి ముహూర్తం ఖరారు చేసుకున్నారు. ఇందుకొరకు ఈనెల 6 నుండి మూడు రోజుల పాటు ప్రతిష్టాపనోత్సవ వేడుకలు నిర్వహించి ఈనెల 8న బహుళ పంచమి రోజు విగ్రహాల ప్రతిష్ట, యంత్ర స్థాపన ప్రక్రియ చేపట్టనున్నారు. ప్రత్యేక అర్చకుల బృందం ఆధ్వర్యంలో త్రయంహ్నిక



గార్గేయ ఆగమశాస్త్ర ప్రకారం విగ్రహ ప్రతిష్ట వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. గుడి నిర్మాణం పూర్తయిన తర్వాత రెండేళ్ల క్రితమే లాంఛనంగా ప్రారంభించినప్పటికీ విగ్రహ ప్రతిష్ట చేపట్టలేదు. తాత్కాలికంగా లింగాలను ప్రతిష్టించి వేడుకలు నిర్వహించి అప్పట్లో దేవతలకు బోనాలు సమర్పించారు. కాగా అన్ని రకాలుగా సానుకూల పరిస్థితులు ఏర్పడిన తర్వాత ఈనెల 8న విగ్రహ ప్రతిష్టకు నిర్ణయించారు. దీనికి సంబంధించిన వివరాలను కమిటీ సభ్యులు వివరించారు. వేడుకల ప్రారంభరోజైన ఈనెల 6న గోపూజ, యాగశాల ప్రవేశం, వివిధ పూజా కార్యక్రమాల అనంతరం అగ్నిప్రతిష్ట అదేరోజు సాయంత్రం విగ్రహాలకు జలాధివాసం, హోమాలు నిర్వహిస్తారు. 7న సామూహిక అష్టలక్ష్మి పూజలు, విగ్రహాలకు నవనీతాధివాసం, గ్రామోత్సవం, అనంతరం విగ్రహాలకు ధాన్య, ఫల, ధన, పుష్ప, శయనాధివాసాలు నిర్వహించి ఈనెల 8న ఉదయం 7.42 గంటలకు యంత్రస్థాపన, విగ్రహాల ప్రతిష్ట, శిఖరప్రతిష్ట ఉంటుందని తెలిపారు. బీరన్న, అక్క మహంకాళి విగ్రహాల ప్రతిష్టాపనోత్సవ వేడుకలకు భక్తులు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

# మార్కెట్ గోదాంను సందర్శించిన ఏసి

**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**

గూడూరులోని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ సోమవారం సందర్శించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం బస్తాలను ఈ గిడ్డంగికి తరలించి స్టోర్ చేస్తున్న క్రమంలో దానిని పరిశీలించేందుకు ఏసి గోదాంను సందర్శించారు. కేసముద్రంలోని ఓ రైస్‌మిల్‌కు కేటాయించిన ధాన్యం నిల్వలను ఈ గిడ్డంగికి తరలించి నిల్వ చేస్తున్నట్లు తెలిసింది. ఈ గిడ్డంగిలో గత నెల వరకు డబ్ల్యుసి ఆధ్వర్యంలో మక్కలను నిల్వ చేసినట్లు తెలిసింది. ఇంకా కొంతమేర గిడ్డంగి ఖాళీగా ఉన్న క్రమంలో ధాన్యాన్ని నిల్వ



చేసేందుకు అధికారులు నిర్ణయించి ఆ దిశగా ఏర్పాట్లు చేయడంతో వారం రోజులుగా ధాన్యాన్ని ఇక్కడికి తరలిస్తున్నారు. గూడూరు -కేసముద్రం రోడ్డు పక్కనే ఈ గిడ్డంగి ఉండడంతో అన్‌లోడింగ్ కొరకు వచ్చిన వాహనాలను రోడ్డు పొడవునా నిలుపుతున్నారు. అన్‌లోడింగ్ వేగంగా జరగడం లేదని, గిడ్డంగి ప్రాంగణంలో మంచినీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యం కూడా అందుబాటులో లేదన్న ఆరోపణల నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్ సోమవారం గిడ్డంగిని సందర్శించి పరిశీలించినట్లు తెలిసింది. ఆ సమయంలో అక్కడున్న రైతులు, హమాలీలు కూడా మంచినీరు, విద్యుత్ సమస్యలను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ సమస్యలపై మార్కెటింగ్ అధికారులను ప్రశ్నించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీల సీమంతాలు



**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో కూడా తమ కార్యాచరణ కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు సోమవారం చం ద్రుగూడెంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ కేంద్రం పరిధిలో లబ్దిదారులుగా ఉన్న గర్భిణీలను ఆహ్వానించి సీమంతాలు చేసారు. ప్రసవ సమయం వరకు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పోషకాహారం తీసుకోవాలని, సుఖ ప్రసవం కొరకు అవసరమైన నియమాలు పాటించాలని గర్భిణీలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి పరిధిలోని అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, ఉమ, రామక్క, ప్రకృత, అనిత, ఈశ్వరి, సువర్ణ, హెల్పర్ నీలమ్మ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో 53.80 వేల క్వింటాళ్ల ధాన్యం ఖరీదు

**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**

మండలంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగి సాగుకు చెందిన ధాన్యం 53.80 వేల క్వింటాళ్లు ఖరీదు చేసారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పిఏసిఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసారు. యాసంగి దిగుబడుల ప్రారంభం సందర్భంగా ఏప్రిల్ చివరి వారంలో ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా నెల రోజుల పాటు వీటి నిర్వహణ కొనసాగింది. అకాల వర్షాల కారణంగా మధ్యలో కొంత మేర ఇబ్బందులు తలెత్తినప్పటికీ అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ కాంటాల ప్రక్రియ, బ్యాగింగ్, లోడింగ్, ట్రాన్‌పోర్టింగ్ దిశగా నిర్వాహకులను అప్రమత్తం చేసారు. ఈనెలారంభం నాటికే దాదాపు అన్ని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. పిఏసిఎస్, ఐకెపి అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం 1274 మంది రైతుల నుండి 53788 క్వింటాళ్ల ధాన్యం సేకరించారు. ఇందులో సన్నరకం ధాన్యం 6082 క్వింటాళ్ల వరకు రైతుల నుండి ఖరీదు చేసారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో అప్పరాజుపల్లి, అయోధ్యాపురం, భూపతిపేట, బొల్లెపెల్లి, గోవిందాపురం, గూడూరు, గుండెంగ, కొల్లాపురం, మట్టెవాడ, తీగలవేణి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 797 మంది రైతుల నుండి 34387.60 (85969 బస్తాలు) క్వింటాళ్ల ధాన్యం ఖరీదు చేసారు. అదేవిధంగా ఐకెపి ఆధ్వర్యంలో గాజులగట్టు, అయోధ్యాపురం, గూడూరు, బొద్దుగొండ, నాయకపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 477 మంది రైతుల నుండి 19400 క్వింటాళ్ల ధాన్యం ఖరీదు చేసారు.

## లోడి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన




**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కోబల్‌తండా శివారు లైన్‌తండాలో లోడి సాంఘీక సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా తండావాసులకు పర్యావరణంపై అవగాహన కలిగించి మొక్కలు నాటారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యత చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని కూడా నిషేధించాలని కోరారు. దాని వల్ల సంభవించే అనర్ధాలపై అవగాహన కలిగించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని తండావాసులతో లోడి సంస్థ ప్రతినిధులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూడు కమలశ్రీనివాస్, లోడి ఉజ్వల ప్రాజెక్టు ఇంప్లిమెంటర్ కుసుమ సురేష్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ పిచ్చిరెడ్డి, మురళి, యశోద పాల్గొన్నారు.

## గంగదేవి తండాలో గంగమ్మగుడి ప్రారంభం



**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**

మండలంలోని కొల్లాపురం శివారు గంగదేవితాండాలో ఆ తండావాసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి గుడిని సోమవారం ప్రారంభించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేపట్టి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి సహకరించిన దాతలకు, ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేసారు. పలువురు నూతన ఆలయాన్ని సందర్శించి గంగమ్మతల్లిని దర్శించుకొని మొక్కుకున్నారు. ఈ వేడుకల్లో బొద్దుగొండ, కొల్లాపురం సర్పంచ్‌లు ముక్కా లక్ష్మణ్‌రావు, పిన్నింటి సుధాకర్‌రావు, ఎంపిటిసి కవితవెంకన్న, గుర్రం నాగేశ్వర్‌రావు, నూనావత్ కృష్ణ, బాను, శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

**కేసముద్రం, జూన్ 5, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఎ గ్రగడ్డ కాలనీకి చెందిన జెల్లంపల్లి అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గోప డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా క్వింటా బియ్యం అందజేసారు. పిల్లల చదువులకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మార్కెట్ డైరెక్టర్ జాటోతు హరి కూడా రూ.2వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి మంజులవెంకన్న, రైతుకోఆర్డినేటర్ ప్రవీణ్, మోడెం రాజు, శ్రీను, సుధాకర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ

## దేశంలో విద్యుత్ వినియోగంలో మనమే నంబర్ వన్.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, జూన్ 4 ప్రభాతవార్త :** చీకట్లో మగ్గిపోతున్న రాష్ట్రాన్ని వెలుగు జిలుగుల తెలంగాణగా మార్చిన ఘనత మన సీఎం కేసీఆర్‌కే చెందుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా పాలకుర్తిలో 132/33కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి అనంతరం మండలకేంద్రంలోని మాంగళ్య గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి విద్యుత్ విజయోత్సవ సభకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ విద్యుత్ లోటు, నిరంతర కోతలు, పవర్‌హాలిడేలు, కరెంటు లేక పంటలు ఎండిపోయే దుస్థితి నుంచి ఇవ్వాళ రాష్ట్రం ఏర్పాటు తరువాత విద్యుత్ మిగులు రాష్ట్రంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్రంలో 27లక్షల 10వేల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, రైతుల తరుపున ఇతర అన్ని రకాల సబ్సిడీగా రూ.50వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ సహకారం అందించిందని తెలిపారు. విద్యుత్ రంగంలో అగ్రగామిగా పాలకుర్తి నియోజకవర్గం ఉందని ఆయన అన్నారు. రజకులకు నాయీబ్రాహ్మణుల సర్వీసులకు ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు సబ్సిడీ అందించామని ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలో అదనంగా పోల్స్ వేయించామని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగంలో మనమే నంబర్ వన్‌గా ఉన్నామని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పాలించే రాష్ట్రాలలో విద్యుత్ సక్రమంగా అందించడం లేదని విమర్శించారు. ఆ పార్టీల నాయకులు గ్రామాల్లో ప్రజలకు లేనిపోని అబద్దాలు చెబుతున్నారని ప్రజలు ఎవరు నమ్మవద్దని వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో 24గంటలు కరెంటు ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. గతంలో తెలంగాణ వస్తే చీకట్లో ఉంటామన్న పాలకులు నేడు కళ్లు తెరవాలని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా విద్యుత్ శాఖ వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలి

## కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త , హన్మకొండ:** రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.సోమవారం మడికొండలో గల ఐటీ పార్క్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటి నీళులన పోశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని అన్నారు.ప్రభుత్వం హరితహారానికి సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాలు,పట్టణాల్లో ఇప్పటి నుంచే కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నారు.రాబోయే తరాలు అరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని సర్పంచ్ అన్నారు.ప్రతీ మొక్క వృక్షంగా ఎదిగే వరకు కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరిప్రసాద్, పలువులు ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో నిరంతరాయంగా కరెంటు

## రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**ములుగుటౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రణాళిక బద్ధంగా పారిశ్రామిక విధానంతో నిరంతరాయంగా కరెంటు అందిస్తున్న రాష్ట్రం దేశంలో ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని మంత్రి సత్యవతిరాథోడ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లీలగార్డెన్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి కార్యక్రమం ఘనంగానిర్వహించారు. రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, జడ్పీచైర్మన్ కుసుమజగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్‌కుమార్‌లతో కలిసి ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. నాడు చీకట్లలో మగ్గిన తెలంగాణ నేడు వెలుగుల జిలుగులతో విద్యుత్ కాంతులతో వెలసిల్లుతుందని ఈ విజయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు చూపేనని అన్నారు. జిల్లా కేంద్రానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కే.టి.రామారావు రానున్నారని ఆమె తెలిపారు. తెలంగాణ రాక ముందు ఆరు గంటల కరెంటు రైతులు ఎంతో ఇబ్బంది పడే ఆనాటి ఉద్యమ స్మృతులను ఆమెగుర్తుచేశారు. ఈ రోజు కరెంటు అందరి ఇంటిలో నిరంతరాయంగా ఉంటుందని, తెలంగాణ రైతుల పట్ల ముఖ్యమంత్రికి ఎంతో ప్రేమ ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఇంతటి సుపరిపాలన గతంలోఏ ప్రభుత్వం చేయలేదన్నారు. త్రాగునీరుకు ఏ బాధ లేకుండా కరెంటుకు ఏ బాధ లేకుండా ఇప్పుడు 30,40 లక్షల రూపాయల వ్యయంతో నూతన ప్రాజెక్టులు నిర్మాణం చేసి నాణ్యమైన కరెంటు అందిస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి అని వ్యవసాయ భావన దగ్గర మీటర్లు వద్దని చెప్పి వ్యవసాయ బోరు బావులకు ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి అని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ కుసుమజగదీష్ మాట్లాడుతూ .. ఏ రాష్ట్రమైన ప్రగతి పథకంలో ముందుకు నడవాలంటే ప్రగతి విద్యుత్ సంస్కరణలు చాలాముఖ్యమని ఆయన అన్నారు. నాడు కారు చీకట్లో జీవించిన తెలంగాణ నేడు వెలుగులతో చూస్తున్నామన్నారు. అనేక విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి ముందుకు పోతున్నామని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి సుపరిపాలన దేశమే గర్వించేలా ఉందన్నారు. ఇది ముఖ్యమంత్రి గొప్పతనం అని ఆయన అభివర్ణించారు. సమావేశం ప్రారంభంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి డీఈ నాగేశ్వరరావు విద్యుత్ ఉత్పత్తి వినియోగం నియోజకవర్గంలో అందిస్తున్న విద్యుత్ సేవల ప్రగతి నివేదిక వివరించారు. సమావేశం ముందు సాంస్కృతిక సారధి కళాకారులు అలరించారు. శాస్త్రీయ నృత్యాలతో చిన్నారులు అబ్బురపరిచారు. ఈ సమావేశంలో జడ్పీవైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరాఆవు, ఎస్ఈ మల్లికార్జున్‌రావు, గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్, జడ్పీటీసీ సకినాల భవాని, రుద్రమదేవీ, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవీ, బుర్ర రజిత, సంబంధిత శాఖ అధికారులు, విద్యుత్ వినియోగదారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# పిర్యాదుదారులకు న్యాయం చేస్తాం

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్, జూన్5, ప్రభాతవార్త** ప్రజావాణిలో వచ్చే పిర్యాదుదారులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన బాధితుల నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. జిల్లా పోలీస్‌కార్యాలయంలో ప్రతిరోజు ప్రజావాణి ఉంటుందని ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటానని ఎస్పి తెలిపారు. ప్రజల రక్షణ కోసమే అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని సమస్యలను పరిష్కరించడంలో పోలీసులు ముందుండి ప్రజలకు న్యాయం జరిగేలా చూడడమే పోలీసుల ప్రధాన కార్తవ్యం అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి పోలీస్ అధికారి పనిచేయాలని, బాధితుల పిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఎస్పి ఆదేశించారు.









వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
భూపాలపల్లి టౌన్, కాళేశ్వరం, మహదేవ్‌పుర్
జనగామ జిల్లా
జాఫర్‌ఘడ్, స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల, దేవరుప్పల, నర్మెట, పాలకుర్తి రూరల్
మహబూబాబాద్ జిల్లా
తొర్రూరు టౌన్, దంతాలపల్లి, పెద్దవంగర
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364